


షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 140 గురువారం 28 మే 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.




# అట్టహాసంగా ప్రారంభమైన మహానాడు..



- జెండా ఎగరేసిన చంద్రబాబు
- అమరావతిలో ఘనంగా ప్రారంభమైన టీడీపీ మహానాడు-2026 వేడుకలు
- పూర్తిగా వర్చువల్ విధానంలో, సాంకేతికత సాయంతో నిర్వహిస్తున్న సభలు
- ఈ ఏడాది 'స్త్రీ శక్తి' థీమ్‌తో కార్యక్రమాల నిర్వహణకు ప్రాధాన్యత
- మొత్తం 10 కీలక తీర్మానాలపై చర్చించి ఆమోదించనున్న పార్టీ నాయకత్వం
- కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్న చంద్రబాబు, లోకేశ్

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 27)**

తెలుగుదేశం పార్టీ వార్షిక మహాసభ 'మహానాడు-2026' అమరావతిలో అట్టహాసంగా ప్రారంభమైంది. పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వారు పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ వేడుకలను పార్టీ శ్రేణులు 'పసుపు పండుగ'గా అభివర్ణిస్తున్నాయి.

**వర్చువల్‌గా కార్యకర్తలతో మమేకం :** ఈసారి మహానాడును పూర్తిగా సాంకేతికత ఆధారంగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తుండటం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1875 క్లస్టర్లకు గాను 1851 క్లస్టర్లను పార్టీ కేంద్ర కార్యాలయంతో అనుసంధానం చేశారు. ప్రతి క్లస్టర్‌లో భారీ ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసి, కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఒక క్లస్టర్‌ను టు-వే కమ్యూనికేషన్ సిస్టమ్ ద్వారా నేరుగా అనుసంధానించి, కార్యకర్తలతో నేతలు ముఖాముఖిగా మాట్లాడనున్నారు.

**'స్త్రీ శక్తి' నినాదంతో టీడీపీ మహానాడు :** ఈ ఏడాది మహానాడును 'స్త్రీ శక్తి' అనే ప్రధాన థీమ్‌తో నిర్వహిస్తున్నారు. మహిళా సాధికారత, పార్టీ నిర్మాణంలో వారి పాత్ర, సామాజిక సేవలో భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. వీటితో పాటు 'కార్యకర్తే అధినేత', 'యువగళం', 'పేదల సేవలో టీడీపీ' వంటి అంశాలపై కూడా చర్చలు జరగనున్నాయి. ఈ మహాసభల్లో మొత్తం 10 కీలక తీర్మానాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు.

కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ ప్రారంభోపన్యాసం చేయనున్నారు. ఆయన తర్వాత మంత్రి నారా లోకేశ్ ప్రసంగిస్తారు. రాబోయే రాజకీయ వ్యూహాలు, ప్రభుత్వ పనితీరు,



# నీది టెన్త్ పేపర్ కొట్టేసిన హిస్టరీ.. నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ

- మూడు అక్షరాల బ్రాండ్ సీబీఎన్ అన్న లోకేశ్
- భవిష్యత్తును ముందుగానే చూసే లీడర్ చంద్రబాబు అని కితాబు
- గొడ్డలి పార్టీ అంటే సైకోకి కోపం వచ్చిందట అని ఎద్దేవా
- ఇకపై ప్రతి ఎన్నికలో మనమే గెలవాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ మన బలమని వ్యాఖ్య

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 27)**

తెలుగుదేశం పార్టీ పండుగలా జరుపుకునే మహానాడు వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో హైబ్రిడ్ మోడల్ లో వేడుకలు కొనసాగుతున్నాయి. వేడుకల సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబుపై ప్రశంసల జల్లు కురిపించారు. విజనరీ లీడర్ సీబీఎన్ అని కొనియాడారు.

"ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మూడు అక్షరాలు చెబితే గౌరవం దక్కుతుంది. ఆ మూడు అక్షరాల బ్రాండ్ సీబీఎన్. ఈ సౌండ్ తాడేపల్లి ప్యాలస్‌కు వినపడాలి..

# టీడీపీ ఆవిర్భావమే ఒక తిరుగులేని చరిత్ర: అనిత



- రికార్డులు సృష్టించడం టీడీపీకి కొత్త కాదన్న అనిత
- మహానాడు ద్వారా ప్రతి హృదయానికి పార్టీ చేరుతోందని వ్యాఖ్య
- చంద్రయ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచిందన్న అనిత

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 27)**

రికార్డులు సృష్టించడం తెలుగుదేశం పార్టీకి కొత్త కాదని, ఆ పార్టీ ఆవిర్భావమే ఒక తిరుగులేని చరిత్ర, సంచలనమని ఏపీ హోంమంత్రి వంగలపూడి

# ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచనలు



- నిత్యం తగినంత నీరు తాగాలన్న ప్రధాని నరేంద్రమోదీ
- వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచన
- వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దని సూచన

# మే 30న కర్ణాటకకు కొత్త సీఎం



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 27)**

కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య గురువారం రాజీనామా చేస్తారని ఇప్పటికే వార్తలు రాగా.. కొత్త ముఖ్యమంత్రి మే 30న ప్రమాణ స్వీకారం చేస్తారని కాంగ్రెస్ వర్గాల సమాచారం. కర్ణాటకలో సీఎం సిద్ధు, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య ముఖ్యమంత్రి పీఠం కోసం ఎప్పటినుంచో పోటీ ఉంది. ఈ నేపథ్యంలో ఎవరి మనసూ నొప్పించకుండా ఈ నాయకత్వ మార్పు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కృషి చేస్తోందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో కొన్నాళ్లుగా నెలకొన్న సందిగ్ధతకు అతి త్వరలోనే తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక, గురువారం సిద్ధరామయ్య తొలుత సహచర మంత్రులకు అల్పాహార విందు ఇచ్చి, అనంతరం బెంగళూరులోని లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు రాజీనామా పత్రం సమర్పిస్తారని సమాచారం. మరోవైపు, డీకే శివకుమార్ రేపు ఉదయాన్నే దిల్లీ నుంచి

# ఉగ్ర దాడులకు పాక్ మూల్యం చెల్లించుకోవాల్సిందే: భారత్



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, మే 27)**

అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బుద్ధి చెప్పింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ.. భారత సార్వభౌమాధికారానికి, శాంతియుత జీవనానికి అడ్డంకులు సృష్టిస్తోందని మండిపడింది. పాక్ చర్యలకు తప్పక మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది.

ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో జరిగిన చర్చలో.. పాకిస్థాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్‌దార్ మాట్లాడుతూ భారత్ పై నోరు పారేసుకున్నారు. జమ్మూకశ్మీర్



# ఆడబిడ్డల వల్లే విజయం..

## ఇది మహిళా మహానాడు

- ఇటీవలి విజయాన్ని దృష్టిలో ఉంచుకుని మహానాడును మహిళలకు అంకితం చేస్తున్నామన్న చంద్రబాబు
- 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నామని వెల్లడి
- ఏఐ, ఏరోస్పేస్ వంటి రంగాలతో ఏపీని గ్లోబల్ టెక్ హబ్‌గా మారుస్తామని హామీ
- మెగా డీఎస్సీ, పోలీస్ నియామకాలతో యువతకు ఉద్యోగ భరోసా కల్పించామన్న సీఎం
- వచ్చే ఎన్నికల కోసం కాదు, భావితరాల కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టీకరణ

# చంద్రబాబును ఎదుర్కోవాలి.. ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరాలి

- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు జగన్ పిలుపు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 27)**

ఏపీలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత జగన్ పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేసే క్రమంలో నియోజకవర్గ ఇంఛార్జిలకు ఆయన తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఏ నియోజకవర్గంలోనైనా,


# 'కులం కోసం రాజకీయాల్లోకి రాలేదు'



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 27)**

'నన్ను విమర్శించే కాపు నాయకులకు 12 ఏళ్ల తరువాత సమాధానం చెబుతున్నా. నన్ను కులపరంగా తిట్టింది చాలు. మా భావజాలం నచ్చితే మద్దతు తెలపండి.. లేకపోతే మౌనంగా ఉండండి.

# ఆర్థిక పరిస్థితులను అర్థంచేసుకుని వాగ్దానాలివ్వాలి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 27)**

రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీలు ఎన్నికల వాగ్దానాలు చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచించారు. హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఆర్థిక పరిస్థితులు బాగాలేవనడం సరికాదన్నారు. మంగళవారం ఇక్కడి వ్యవసాయ పరిశోధన మండలి ప్రాంగణంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ రచించిన 'అప్నాపన్' పుస్తకాన్ని మాజీ ప్రధాని దేవేగౌడతో కలిసి ఆవిష్కరించి,

# నీది టెన్త్ పేపర్ కొట్టేసిన హిస్టరీ.. నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ

టీమ్ 11 టీవీలో మహానాడు చూస్తుంది. ఒక్కరితో అయితే పోటీ పడగలం. కానీ ఆయనలో 25 ఏళ్ళ కుర్రాళ్లు ముగ్గురు ఉన్నారు. ఆయన జెట్ స్పీడ్‌లో వెళుతుంటారు. ఆయన స్పీడ్ అందుకోవడానికి మనం కష్టపడుతున్నాం. అప్పుడు కియా... ఇప్పుడు ఫైటర్ జెట్స్. అప్పుడు ఐటీ.. ఇప్పుడు ఏఐ. అప్పుడు హైటెక్ సిటీ.. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ. అప్పుడు సైబరాబాద్... ఇప్పుడు అమరావతి. భవిష్యత్తును ముందుగానే చూసే విజనరీ మన లీడర్ సీబీఎన్. స్త్రీశక్తిని మహా శక్తిగా మార్చింది, మహిళలకు విద్య, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది, డ్వాక్రా ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది, తన తల్లి పడిన కష్టం మరే తల్లి పడకూడదని దీపం పథకం ప్రవేశపెట్టింది, మహిళలను బస్ కండక్టర్స్ చేసింది మన సీబీఎన్. దేశంలోనే మొదటి మహిళా స్పీకర్‌గా ప్రతిభా భారతిని నియమించింది మన సీబీఎన్. ఎవరైనా మహిళల జోలికి వస్తే అదే వారికి లాస్ట్ డేట్ అని చెప్పిన దమ్మున్న నాయకుడు మన సీబీఎన్" అని లోకేశ్ ఉద్ఘాటించారు.తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత అని లోకేశ్ అన్నారు.. 2019 నుంచి 2024 వరకు పసుపు సైన్యం చేసిన పోరాటం ఒక చరిత్ర. మనం కొట్టిన దెబ్బకి వై నాట్ 175 కాస్తా టీమ్ 11 అయిందని ఎద్దేవా చేశారు. ఒకే రాష్ట్రం -- ఒకే రాజధాని -- అభివృద్ధి వికేంద్రీకరణ మన విధానమని చెప్పారు. దేశవ్యాప్తంగా వచ్చే పెట్టుబడుల్లో ఈరోజు 25 శాతం ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నాయని తెలిపారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, ఫైటర్ జెట్ ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయని చెప్పారు. "గొడ్డలి పార్టీ అంటే సైకోకి కోపం వచ్చింది అంట. మాది గూగుల్ -- మీది గొడ్డలి. మాది ఫైటర్ జెట్స్ -- మీది ఫ్యాక్షన్. మాది కియా -- మీది కిడ్నాప్. బాబాయిని చంపింది గొడ్డలితో కాదా? తల్లిని ఇంటి నుండి బయటకు గెంటింది నిజం కాదా? చెల్లికి అన్యాయం చేసి ఆస్తులు కొట్టేసింది నిజం కాదా? అందుకే గొడ్డలి పార్టీ అంటున్నాం" అని చెప్పారు.

"నిజం గడప దాటే లోగాని అబద్ధం ప్రపంచం చుట్టి వస్తుంది. బాబాయిని చంపి కత్తి బాబుగారి చేతిలో పెట్టారు. వైసీపీ ఫేక్ ప్రొపగాండాను గట్టిగా తిప్పికొట్టాలి. ఇప్పుడు రోజుకో కుట్రతో వస్తున్నారు. సైకో... నీది టెన్త్ క్లాస్ పేపర్ కొట్టేసిన హిస్టరీ ... నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ. టీచర్లను లిక్కర్ షాప్ ముందు నిలబెట్టిన హిస్టరీ నీది... టీచర్లను ట్రైనింగ్ కోసం సింగపూర్ పంపిన హిస్టరీ నాది. 5 సంవత్సరాల్లో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయని హిస్టరీ నీది ... 16,347 టీచర్ పోస్టులు ఒక్కసారిగా భర్తీ చేసిన హిస్టరీ నాది. జాబ్ క్యాలెండర్ అని సాక్షి క్యాలెండర్ చేతిలో పెట్టిన హిస్టరీ నీది ... 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన హిస్టరీ నాది" అని జగన్ ను ఉద్దేశించి లోకేశ్ ఎద్దేవా చేశారు.ఇక నుంచి మనం గేర్ మార్చాలని, మిషన్ మోడ్‌లో పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి ఎన్నికలోనూ మనమే గెలవాలి, అదే మన గోల్ అని చెప్పారు. "ప్రజల్లోకి వెళదాం. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి. అహంకారం వద్దు. అహంకారం చూపిన వారికి 151 కాస్తా 11 అవడం చూశాం. ప్రజలకు సేవ చేయడం మన ధ్యేయం. మనం అనుకున్నది సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు ముఖ్యం. ఒకే ప్రభుత్వం ఉండటం వల్లే గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ మన బలం. మనకు నమో ఉన్నారు. నమో అంటే నాయుడు-మోదీ. వీరిద్దరితో కలిసి పవనన్న కాంబోతో పోలవరం, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఉక్కు, అమరావతి, కర్నూల్ హైకోర్టు బెంచ్ సాధించాం" అని లోకేష్ పేర్కొన్నారు.

## మే 30న కర్ణాటకకు కొత్త సీఎం

నేరుగా సీఎం ఇంటికి వెళ్లనున్నారు. అక్కడ వారు సమావేశం కానున్నారని ఆయన కార్యాలయం తెలిపింది. అనంతరం ఇద్దరు నేతలు మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. దాంతో సీఎం మార్పుపై కొనసాగుతున్న ఊహాగానాలకు వారు ఒక ఫుల్‌స్టాప్ పెట్టనున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. ప్రధానంగా సీఎం పదవికి రేసులో ఉన్నవారిలో డీకేతో పాటు జి.పరమేశ్వర పేరు వినిపిస్తోంది. తాను రాజీనామా చేసినా సీఎం పదవిని కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంకుగా ఉన్న అహింద వర్గాలకే కేటాయించాలని సిద్ధరామయ్య అధిష్ఠానానికి ప్రతిపాదించారు. దీనికి అధినాయకత్వం సమ్మతిస్తే దళిత నేత, హోంమంత్రి డాక్టర్ జి.పరమేశ్వరకు అవకాశం దక్కనుంది. మరోవైపు, 2023లో పార్టీ ఇచ్చిన మాట ప్రకారం.. రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీలో భాగంగా తనకే ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చి తీరాలని అగ్రనేతల ముందు డీకే శివకుమార్ డిమాండ్ చేసినట్లు సమాచారం.

## అట్టహాసంగా ప్రారంభమైన మహానాడు..

పార్టీ బలోపేతం వంటి అంశాలపై తమ ప్రసంగాల ద్వారా స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. ఈ మహానాడు ద్వారా గ్రామస్థాయి కార్యకర్తలతో అనుసంధానం పెంచుకుని, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై పూర్తిస్థాయిలో దిశానిర్దేశం చేయాలని టీడీపీ నాయకత్వం భావిస్తోంది. పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ, రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులు, పలువురు సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

## ఆర్థిక పరిస్థితులను అర్థంచేసుకుని వాగ్దానాలివ్వాలి

మాట్లాడారు."నేను ఉచిత పథకాలకు వ్యతిరేకం. ఉచితంగా ఇవ్వాలనుకుంటే విద్య, వైద్యమే ఇవ్వాలి. రాజకీయాల్లో సేవ, నిబద్ధత, చేసింది చెప్పుకోవడం ముఖ్యం. ప్రధాని మోదీని చూసి ఈ విషయాలు నేర్చుకోవాలి. మోదీ, శివరాజ్‌సింగ్‌లు గుజరాత్, మధ్యప్రదేశ్ సీఎంలుగా ఉన్నప్పుడు నర్మద నది సమస్యను పరిష్కరించిన తీరును ఇతర రాష్ట్రాలూ ఆదర్శంగా తీసుకోవాలి. శివరాజ్‌సింగ్‌ను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రతిపాదించింది నేనే" అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.ప్రధాని మోదీ నేతృత్వంలోని ఈ ప్రభుత్వాన్ని ప్రజలు తమదిగా భావిస్తున్నారు.. ఆ విషయాలనే పుస్తకంలో వివరించానని శివరాజ్‌సింగ్ చౌహాన్ చెప్పారు. కార్యక్రమంలో పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్రమంత్రులు కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవేగౌడ, వెంకయ్యనాయుడు, నరేంద్రసింగ్ తోమర్, శివరాజ్‌సింగ్ చౌహాన్ సతీమణి సాధనాసింగ్‌ల పాదాలకు లోకేశ్ నమస్కరించి, ఆశీస్సులు తీసుకున్నారు.

## చంద్రబాబును ఎదుర్కోవాలి.. ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరాలి

ఏ ఒక్క స్థానంలోనైనా ఎన్నిక ఏకగ్రీవమైతే, దానిని పూర్తిగా ఆ ఇంఛార్జి వైఫల్యంగానే పరిగణిస్తానని తేల్చిచెప్పారు.తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, సమన్వయకర్తలు, ఇంఛార్జిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ కుట్రలను ఎదుర్కొని ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. "ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలి. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగిందంటే మాత్రం నేను చాలా సీరియస్‌గా తీసుకుంటా. ఇది మళ్లీ మళ్లీ చెబుతున్నా. అలా జరిగితే అది నియోజకవర్గ ఇంఛార్జి ఫెయిల్యూర్‌గానే భావిస్తా" అని జగన్ స్పష్టం చేశారు.అభ్యర్థుల ఎంపిక, వారికి ఇవ్వాల్సిన భరోసాపై కూడా జగన్ దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఎస్సీలు బలంగా ఉన్న గ్రామాల్లో వారి నుంచే అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ, ఇంఛార్జి అండగా ఉన్నారనే ధైర్యాన్ని కల్పించాలని, అలా చేస్తేనే అసెంబ్లీ ఎన్నికల్లో వారు మనకు అండగా నిలుస్తారని వివరించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తించి, ఎన్నికల బరిలోకి దింపాలని ఆదేశించారు.చంద్రబాబు ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ నేతలకు సూచించారు. ఇందుకోసం 'వెన్నుపోటు రెండేళ్లు' పేరుతో రూపొందించిన బుక్‌లెట్‌ను ప్రతి ఇంటికీ చేరవేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లోపాలపై ఇంటింటా చర్చ జరిగేలా చేయడం ద్వారా ప్రజలే ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని నేతలకు స్పష్టం చేశారు.

## ఉగ్ర దాడులకు పాక్ మూల్యం చెల్లించుకోవాల్సిందే: భారత్

అంశాన్ని లేవనెత్తారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడాన్ని ప్రస్తావించారు. పాక్ అధికారి వ్యాఖ్యలపై ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ ఘాటుగా స్పందించారు. పూర్తి చట్టబద్ధంగా భారత్‌లో భాగమైన భూభాగాలను ఆక్రమించుకోవాలని పాక్ ప్రయత్నిస్తోందన్నారు. దీంతో స్వతంత్ర భారతదేశం సరిహద్దు దురాక్రమణలపై పోరాడుతూనే ఉందన్నారు. యుద్ధాలు, ఉగ్రవాదానికి మద్దతిస్తూ పాక్ పదేపదే ఐరాస నిబంధనలను ఉల్లంఘించిందన్నారు. సరిహద్దు ఉగ్రవాదం, భారత్ రక్తమోడాలన్న పాక్ సిద్ధాంతం.. ఐరాస నిబంధనలకు కట్టుబడి ఉన్నామనే దాని డొల్ల మాటలను బహిర్గతం చేస్తుందన్నారు. అటువంటి సరిహద్దు ఉగ్రదాడుల నుంచి తనని తాను రక్షించుకునే హక్కు భారత్‌కు ఉందన్నారు. ఈ చర్యలన్నింటికీ పాక్ కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

## ఆడబిడ్డల వల్లే విజయం..

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 27)

ఇటీవలి ఎన్నికల విజయంలో మహిళలు కీలక పాత్ర పోషించారని, అందుకే ఈ మహానాడును వారికి అంకితం చేస్తూ 'మహిళా మహానాడు'గా ప్రకటిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వర్చువల్ విధానంలో జరిగిన మహానాడు సభలో ఆయన మాట్లాడుతూ, మహిళలు, యువత భవిష్యత్తే తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం 'స్త్రీ శక్తి' ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 'దీపం 2.0' కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చంద్రబాబు వివరించారు. రానున్న రోజుల్లో 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జెన్ జీ, జెన్ ఆల్ఫా తరం ఆలోచనలకు అనుగుణంగా విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఏఐ, ఏరోస్పేస్, సెమీ కండక్టర్స్ వంటి ఆధునిక రంగాలకు ఆంధ్రప్రదేశ్‌ను చిరునామాగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్థానంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నామని, దీని ద్వారానే 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని అన్నారు. ఫైటర్ జెట్, బుల్లెట్ మోటార్‌సైకిల్ వంటి ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇచ్చామని గుర్తుచేశారు.

కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులను, 5,757 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేసిందని చంద్రబాబు వెల్లడించారు. తమ పార్టీ వచ్చే ఎన్నికల కోసం కాకుండా, వచ్చే తరాల భవిష్యత్తు కోసం పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. ఆకాశమే హద్దుగా అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు.

## టీడీపీ ఆవిర్భావమే ఒక తిరుగులేని చరిత్ర: అనిత

అనిత వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుతం హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న ఈ మహానాడు ద్వారా గ్రామ గ్రామానికి, ప్రతి కార్యకర్త హృదయానికి పార్టీ చేరుతోందని హర్షం వ్యక్తం చేశారు.ఈ ఏడాది మహానాడును 'స్త్రీశక్తి' థీమ్‌తో నిర్వహించడం మహిళల ఆత్మగౌరవం, సాధికారత, భద్రత పట్ల టీడీపీకి ఉన్న సంకల్పానికి నిదర్శనమని అనిత పేర్కొన్నారు. మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతోనే నారా లోకేశ్ 33 శాతం సీట్ల కేటాయింపుపై భారీ ప్రకటన చేశారని గుర్తుచేశారు.ఇదే వేదికపై వైసీపీపై హోంమంత్రి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గతంలో 'జై జగన్' అనడానికి నిరాకరించి, 'జై చంద్రబాబు.. జై తెలుగుదేశం' అన్నందుకు బీసీ కార్యకర్త తోట చంద్రయ్యను గొడ్డలి పార్టీ రౌడీలు నడిరోడ్డుపై గొంతుకోసి చంపారు" అని మండిపడ్డారు. నాటి జగన్ ప్రభుత్వం ఆ కుటుంబానికి అన్యాయం చేస్తే.. నేడు చంద్రబాబు ప్రభుత్వం వారికి అండగా నిలిచిందని, మహానాడు పండుగ వేళ చంద్రయ్య కుమారుడు వీరాంజనేయులు ప్రభుత్వ ఉద్యోగిగా నియమితులయ్యారని అనిత వెల్లడించారు.

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచనలు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 27)

దేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు కీలక సూచనలు చేశారు. తీవ్రమైన వేడి పరిస్థితుల్లో పలు జాగ్రత్తలు సూచించారు. నిత్యం తగినంత నీరు తాగాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదిక ద్వారా ఆయన ప్రజలకు జాగ్రత్తలు చెప్పారు. వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచించారు.అతి తీవ్రమైన వేడి నుంచి ప్రజలు తమను తాము కాపాడుకోవాలని అన్నారు. వృద్ధులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇతరులకు సహాయం చేయాలని, ఇళ్లు, దుకాణాల వద్ద ఆరుబయట పక్షులు, జంతువుల కోసం నీటిని ఉంచాలని కోరారు. ఎండ కారణంగా ఎవరికైనా ఏమైనా అయితే ఏం జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు.తల తిరగడం, వికారం, అలసట వంటి వడదెబ్బ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. చుట్టూ ఉన్నవారిలో ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ కోల్పోయినట్లు అనిపించినా, నీరసించినా వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇలాంటి సమయాల్లో అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడుతామని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావం పిల్లలు, వృద్ధులు, రైతులు, కార్మికులపై ఎక్కువగా ఉంటోందని అన్నారు.రాబోయే రోజుల్లో ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. విదర్భ, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, రాజస్థాన్, బీహార్, ఒడిశా, తెలంగాణ, కోస్తా, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తున్నాయి. మే 29 నుంచి ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## 'కులం కోసం రాజకీయాల్లోకి రాలేదు'

నేను కులం కోసం రాజకీయాల్లోకి రాలేదు. నా దేశం.. నా నేల.. నా రాష్ట్రం కోసం వచ్చా. నన్ను ఒక కుల నాయకుణ్ని చేయాలనుకునేవారికి ఓ సలహా. మీరంతా ఏకాభిప్రాయంతో ముఖ్యమంత్రి అభ్యర్థిని నిలబెట్టండి. మీ వెనక ఉన్న కుల నాయకుల సాయంతో సీఎం అయిపోండి' అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తనను నిత్యం విమర్శించేవారికి ఘాటుగా బదులిచ్చారు. 'మాట్లాడితే వంగవీటి రంగాను తీసుకొస్తారు. ఆయన సతీమణి కమ్మ. వాళ్ల బిడ్డలు రెండు వర్గాలకు చెందినవారవుతారు. అది ఎవరూ చూడరు. నేనెప్పుడూ కుల ప్రస్తావన తీసుకురాలేదు. కులం అనేది సామాజిక సత్యం. దాన్ని గౌరవిస్తాం. ఎంత కాలం మీరంతా విమర్శిస్తారు.. మీ చిట్టాలు విప్పాలా' అని ఘాటుగా ప్రశ్నించారు. రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ మంగళవారం రాత్రి జిల్లా జనసేన సాధక్‌లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కులాలు, మతాలు దాటి మాట్లాడుతుంటే తగ్గితగ్గి విసుగు వచ్చిందని, పనికిరాని విశ్లేషణలు, విమర్శలు చేస్తే బలంగా సమాధానమిస్తానని హెచ్చరించారు. 'జేడీ వచ్చారు.. విశాఖ ఎంపీ స్థానం ఇస్తే ఓడిపోయారు. సినిమాలు చేస్తున్నానని వెళ్లిపోయారు. తోట చంద్రశేఖర్ భారాసకు వెళ్లిపోయారు. వాళుంటే రాజసభ సభ్యులయ్యేవారేమో! నేను మనోహర్‌ను నాయకుడిగా పెట్టుకుంటా. ఎవరేం చేస్తారో చేసుకోండి' అని వ్యాఖ్యానించారు. కులాల గురించి ఎవరైనా మాట్లాడితే సామాజిక మాధ్యమ వేదికగా ఘాటుగా స్పందించాలని సాధక్‌లను ఆదేశించారు.

## మాదకద్రవ్య రహిత ప్రకాశం జిల్లా ఆవిష్కరణే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 27)

మాదకద్రవ్య రహిత ప్రకాశం జిల్లా ఆవిష్కరణే లక్ష్యంగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా సంబంధిత అధికారులతో బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమావేశం (ఎన్ కార్డ్ కమిటీ) నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 20 హాట్ స్పాట్ లలో విజిబుల్ పోలీసింగ్ ఉండాలన్నారు. ఎక్సైజ్, పోలీస్ అధికారులు ఈ ప్రాంతాలపై మరింత దృష్టి సారించాలని ఆయన చెప్పారు. మాధక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రెగ్యులర్ పాఠ్యాంశాలతో పాటు ఈ విషయాలను కూడా విద్యార్థులకు బోధించాలని చెప్పారు. ట్రెమడాల్, ఆల్ప్రజోలం మందులను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించే ఔషధ దుకాణాల లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడినవారిని దాని నుంచి విముక్తి కల్పించడంలో డీఎడిక్షన్ సెంటర్, డ్రగ్స్ నియంత్రణ విభాగ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. కాగా, గంజాయి కేసుల నమోదు, అక్రమ తరలింపును అడ్డుకొని సీజ్ చేసిన వివరాలను జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం, పోలీసు శాఖ పరంగా తీసుకుంటున్న చర్యలను ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ శ్రీధర్‌రెడ్డి, సబ్ కలెక్టర్ హిమవంశీ, ఆర్డీవోలు, డీఎస్పీలు, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఉషారాణి, ఆర్ఐఓ ఆంజనేయులు, డీఈవో రేణుక, గనులశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, మార్కెటింగ్‌శాఖ సహాయ సంచాలకులు వరలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.





## తల్లిని హతమార్చిన తనయుడు అరెస్ట్

(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, మే 27)



తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలోని చందనమూడి గ్రామంలో ఏప్రిల్ 25వ తేదీ రాత్రి 12 గంటల సమయంలో తల్లిని హతమార్చిన తనయుడని పోలీసుల అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరుగుతుందని డీఎస్పీ చెంచు బాబు మీడియాకు తెలియజేశారు. బుధవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆంబూరు సుజాత అను ఆమెపై తన పెద్ద కుమారుడు అయిన ఆంబూరు సుధీర్ తల్లి పై పెట్రోల్ పోసి నిప్పు అందించగా కాలిన గాయాలతో నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు తెల్లవారుజామున మరణించందని, మృతురాలి కుమారుడు అంబూరు సుధీర్ సాక్షాలను దాచిపెట్టి ఎవరికీ అనుమానం రాకుండా తన తల్లి ప్రమాదవశాత్తు మరణించినట్లుగా అందరినీ నమ్మించాడని, నేర స్థలములు క్షుణ్ణంగా పరిశీలించి క్లూస్ టీం, నేర స్థలములో అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను భద్రపరిచి దర్యాప్తు కొనసాగించి కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేసి ముద్దాయి అంబురు సుధీర్‌ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరుగుతుందని డిఎస్పి అన్నారు. మీడియా సమావేశంలో డీఎస్పీ చెంచుబాబుతో పాటు దొరవారి సత్రం ఎస్ఐ జీవి చౌదరి ఉన్నారు.





ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

28.05.26 గురువారం


## ప్రకాశం జిల్లాకు తలమానికంగా రామాయపట్నం పోర్టు

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 27)**

ప్రకాశం జిల్లాకు తలమానికంగా మారనున్న రామాయపట్నం పోర్ట్ మొదటి విడత నిర్మాణ పనులు నిర్దిష్టమైన గడువులోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత పోర్టు అది కారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశిలతో కలసి రామాయపట్నం పోర్టును సందర్శించి, పోర్టు నిర్మాణ పనులను, పోర్టు నిర్వాసితులకు నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను పరిశీలించి, సంబంధిత పనులు నిర్దిష్టమైన గడువులోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తొలుత జిల్లా కలెక్టర్ రామాయపట్నం పోర్టు పరిధిలోని కర్లపాలెం గ్రామ నిర్వాసితులకు తెట్టు వద్ద నిర్మిస్తున్న పునరావాస కాలనీని సందర్శించి నిర్మాణ పురోగతిని పరిశీలించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తెట్టు నుండి పోర్టు వరకు చేపడుతున్న రైల్వే లైన్ పనులను పరిశీలించారు. తదుపరి సాలిపేటలోని ఎస్టి కాలనీని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాలిపేట లోని రమణయ్య కు చెందిన రొయ్యల హేచరీని పరిశీలించారు. తదుపరి పోర్టు పరిపాలనా భవన నిర్మాణాన్ని, పోర్టు నిర్మాణ పనులను పరిశీలించి పోర్టు నిర్మాణ పనుల పురోగతి, భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పనుల పురోగతిని అధికారులు, పోర్టు నిర్మాణ కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టరుకు వివరించారు. పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వారిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేవూరు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ విధానాన్ని పరిశీలించడంతో పాటు ఎంత శాతం ప్రక్రియ పూర్తి చేసారు, ఏ విధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ (తరువాయి 4లో...)

## గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**








**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 27)**

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా నిర్వహించడంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. బుధవారం ఒంగోలు నగరంలోని ఎస్జివిఎస్ ఫంక్షన్ హాల్లో ప్రకాశం, మార్కాపురం, బాపట్ల జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్ శాఖ అధికారులకు నిర్వహించిన ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల అమలు మరియు గ్రామ పంచాయతీలలో ఘన వ్యర్థాల శుద్ధి కేంద్రాల కార్యాచరణ పై పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు నిర్వహించిన వర్క్‌షాప్లో జిల్లా కలెక్టర్ రాజాబాబు పాల్గొని ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్లీన్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్న లక్ష్యంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుచున్నదన్నారు. పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు అన్నీ వర్గాల ప్రజలను భాగస్వాములు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ' స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ' కార్యక్రమాన్ని 17 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవడం ద్వారా ఆరోగ్యంతో పాటు గౌరవం కూడా పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామం లేదా మండలాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆ గ్రామానికి లేదా మండలానికి గౌరవం పెరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరం అయినప్పటికిని ఇంకా కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛత గురించి మాట్లాడుతున్నామంటే ఎక్కడో మనలో స్వచ్ఛత పై నిర్లక్ష్యం అనేది ఉందన్నారు. జల సురక్ష మిషన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించాలన్న లక్ష్యంతో జిల్లా లోని అన్నీ గ్రామ పంచాయతీలలో నీటి ట్యాంకులను శుభ్రం చేయడం, బోర్లుకు మరమత్తులు చేపట్టడం, ఎప్పటికప్పుడు నీటిని సాంపిల్స్ తీయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నప్పటికినీ, చాలా మంది ప్రజలు బబుల్ వాటర్ తాగడం జరుగుచున్నదన్నారు. వాటిలో మినరల్స్ తక్కువ శాతం ఉంటుందని, ప్రభుత్వం అందిస్తున్న వాటర్‌లో మినరల్స్ శాతం ఎక్కువగా ఉంటుందన్న విషయాన్ని ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం నిర్వహిస్తున్న వర్క్ షాప్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల అమలు, గ్రామ పంచాయతీలలో ఘన వ్యర్థాల శుద్ధి కేంద్రాల నిర్వహణ పై తెలియచేసే అంశాలను, విషయాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకొని గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రం ఉంచేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛ కార్యక్రమాల్లో ప్రజలను కూడా భాగస్వాములు చేస్తూ వారిలో స్వచ్ఛత అనేది ఆరోగ్య అలవాటుగా మార్చే లక్ష్యంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా నిర్వహించడంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పంచాయతీరాజ్ శాఖ అడిషనల్ కమీషనర్ యం సుధాకర్‌రావు, జడ్పి సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, ప్రకాశం, మార్కాపురం, బాపట్ల జిల్లాల డిఎల్డిఓలు, ఎంపిడిఓలు, డిప్యూటీ ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని చాటిచెప్పింది తెలుగుదేశం పార్టీ

**ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 27)**

తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ, మన ఖ్యాతిని నలు దిశల వ్యాపింప చేసింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. తెలుగుదేశం పార్టీ పండుగ ల మహానాడు కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నియోజకవర్గంలో వివిధ సెక్టార్లలో జరుగుతున్న కార్యక్రమాలకు ఒంగోలు అబ్జర్వర్ డాక్టర్ జెడ్ శివప్రసాద్, పిడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య కలిసి పాల్గొని కార్యకర్తలకు ఉత్తేజాన్ని నింపారు. నగరంలో 12 క్లస్టర్లలో మహానాడు కార్యక్రమం జరుగుతున్నాయి. తొలుత బండ్ల మెట్ట అజంతా శుభం కల్యాణ మండపంలో 8వ క్లస్టర్ లో జరుగుతున్న మహానాడులో ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పాల్గొన్నారు ముందుగా పార్టీ జెండాను జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఉగ్రసింహారెడ్డి ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పార్టీని స్థాపించి ప్రతి సంవత్సరం మహానాడు జరుపుకొని అందులో తీర్మానాలు చేసుకొని భవిష్యత్తు కార్యక్రమాలను అమలు చేసే విధంగా రూపొందించాలని పార్టీ ఏర్పడి 44 సంవత్సరాలు అయినా ప్రజలు పార్టీకి పట్టుకొమ్మల నిలబడి అధికారం లోకి తీసుకొచ్చారని అన్నారు. ఇప్పడి వరకు జరిగిన మహానాడులకు భిన్నంగా వర్చువల్ పద్ధతిలో మహానాడు ను జరపటం ఎంతోమంది అభిమానులను కలుసుకోవడం చాలా సంతోషాన్నిచ్చిందని జనార్ధన్ రావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నారా లోకేష్ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మహిళలకు రిజర్వేషన్ అమలు చేసిన రాష్టంలో మాత్రం 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని అసెంబ్లీలో ప్రకటించడంతో పాటుగా మహానాడులో తీర్మానాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. (తరువాయి 4లో...)

## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**











**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 27)**

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. తెలుగు తమ్ముళ్ల పసుపు పండుగ మహానాడు కార్యక్రమం బుధవారం మార్కాపురం నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల కోలాహలం మధ్య సాగింది. ఈ కార్యక్రమం మార్కాపురం నియోజకవర్గంలోని 11 క్లస్టర్ల పరిధిలో విడివిడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం రూరల్ మండలంలోని క్లస్టర్ 1, క్లస్టర్ 5లలో, మార్కాపురం పట్టణంలోని క్లస్టర్ 2, క్లస్టర్ 3, క్లస్టర్ 4, తర్లుపాడు మండలంలోని క్లస్టర్ 6, 7లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దరిమడుగు గ్రామంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన అన్న స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించి అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ ఈ రోజు మన జాతీయ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తానని చెప్పడం, మార్కాపురం జిల్లా అభివృద్ధికి కట్టు పడ్డానని చెప్పడం మార్కాపురం జిల్లా వాసుల పట్ల ముఖ్యమంత్రి చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. అనంతరం మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి సంక్షేమం అభివృద్ధిలో కలయికతో మన ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని గతంలో వైసిపి పాలకులు పెన్షన్లు 3000 రూపాయలు ఇస్తామని మాట తప్పి 3000 రూపాయలు చేయడానికి 4 సంవత్సరాలు కాలం తీసుకున్నారని, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేశామని చెప్పి ఆ ప్రాజెక్టును ప్రారంభించి వెళ్లిపోయారని ఇప్పటికీ ఆ ప్రాజెక్టు పూర్తికి రూ.2500 కోట్లు అవసరమన్నారు. చిత్తశుద్ధితో పనిచేసి ఈ డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని అన్నారు. ఇప్పటికే మార్కాపురం జిల్లా ఇచ్చామని, త్వరలోనే ప్రభుత్వ మెడికల్ కాలేజీని టెండర్లు పిలిచి పూర్తి చేస్తామని అన్నారు. ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్ది ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా సస్యశ్యామలశీ చేస్తామని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు వస్తాయని ఇప్పటికే మూడు వేల కోట్ల రూపాయలతో కొనకనమిట్ల రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నామని ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేస్తామని అన్నారు. పార్టీలో ఏమన్నా చిన్న సమస్యలు ఉంటే అంతర్గతంగా చర్చించుకుందాం అని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కష్టపడి అద్భుత గెలుపు సాధించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ వర్చువల్ మహానాడు కార్యక్రమంలో ఆయా క్లస్టర్ల పరిధిలోని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంజీవని నర్వ సెంటర్‌తో పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత**







**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, మే 27)**

త్వరలో మార్కాపురం జిల్లాలో ఏర్పాటు చేయనున్న 'సంజీవని నర్వ సెంటర్ ' తో పేదలకు మరిన్ని వైద్య సేవలు అందుతాయని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. గత వారంలో ఈ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని, రెండో విడతగా మార్కాపురం జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో బుధవారం గిద్దలూరు నియోజకవర్గంలోని బేస్తవారిపేట, కొమరోలు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, అదే విధంగా గిద్దలూరు నియోజకవర్గంలోని కృష్ణంశెట్టిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ వసతులు, సౌకర్యాల పై సిబ్బందిని అడిగి ఆరా తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు సంబంధించి రికార్డ్ డేటా బేస్డ్ తయారు చేసేందుకు అదే విధంగా జబ్బు స్థాయిని బట్టి స్పెషలిస్ట్ డాక్టర్‌కు అను సంధానం చేయడం కార్యక్రమాలు దీని ద్వారా చేయబడతాయని వివరించారు. రోగుల ఆరోగ్యంతో పాటు, చిన్నారులు, మాతృ మరణాలు లేకుండా చేయడానికి ఈ సెంటర్లు ఉపయోగపడ తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఎంహెచ్వో కె రాహుల్, ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని చాటిచెప్పింది తెలుగుదేశం పార్టీ
















గద్దలగుంటలో జరుగుతున్న క్లస్టర్ మహానాడుకు, శంకర్ నారాయణ కళ్యాణ మండపంలో జరుగుతున్న మహానాడుకు, లాస్య గ్రాండ్‌లో జరుగుతున్న మహానాడుకు, ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరుగుతున్న స్వయంగా పాల్గొని కార్యకర్తలను పలకరించారు. 28వ తేదీ అన్న నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా రెండవ రోజు మహానాడు కార్యక్రమం జరుగుతుందని ఈ మహానాడు కార్యక్రమంలో కూడా ప్రజలు ఎక్కువగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, క్లస్టర్ నాయకులు గుంటూరు రాంబాబు, పాటిబండ్ల ఆనందరావు, పల్లపోతు వెంకటేశ్వర్లు, సికాకొల్లు సత్యనారాయణ కార్యదర్శి బి వెంకట్, 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, యాలటూరి రవి, పాలపర్తి లక్ష్మీనారాయణ, పప్పు శ్రీనివాసరావు, తూము రాజేష్, తూము సుబ్బారావు, కుసుమ కుమారి, ఈవీఎస్ లక్ష్మి, సుజాత, ఆర్ల వెంకటరత్నం, అనంతమ్మ, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, బోను దుర్గ, ఇతర మహిళా నాయకురాళ్ళు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నేడు అధికారికంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 27)**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో 28వ తేదీ గురువారం ఉదయం 9:30 గంటలకు ఒంగోలు నగరంలోని అద్దంకి బస్టాండు సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటిస్తారని కలెక్టర్ కార్యాలయ సిబ్బంది ఓ ప్రకటనలో తెలిపారు.

## చారిత్రాత్మకం "మహానాడు 2026 వేడుకలు"

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 27)**

తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక అయిన మహానాడు ప్రాముఖ్యతను, దాని నిరంతర ఆవశ్యకతను వివరిస్తూ వినుకొండ గంగినేని కళ్యాణ మండపంలో జరుగుతున్న వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ప్రసంగించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమర్థ సారథ్యం, మంత్రి నారా లోకేష్ యువ నాయకత్వం, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పర్యవేక్షణలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న ఈ మహానాడు వేడుకలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిణామాలకు అద్దం పట్టే మహానాడు ప్రధాన ఉద్దేశాన్ని, పార్టీ ప్రవేశపెడుతున్న కీలక రాజకీయ, ఆర్థిక, సంక్షేమ తీర్మానాల వివరాలను ఆయన శ్రేణులకు వివరించారు. సాంకేతికతను జోడిస్తూ పార్టీ శ్రేణులను మరింత అనుసంధానం చేసేందుకు రూపొందించిన "డిజిటల్ మహానాడు" ప్రత్యేకతలను తెలియజేస్తూ, ఈ పండుగ జ్ఞాపకార్థం ప్రచురించిన "మహానాడు ప్రత్యేక సంచిక"ను జీవి ఆంజనేయులు ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీకి అసలైన బలం, ఊపిరి కార్యకర్తలేనని కొనియాడారు. కష్టకాలంలోనూ జెండాను గుండెలకు హత్తుకుని, పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి కార్యకర్తకూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని, రాబోయే రోజుల్లో వారి కష్టానికి తగిన గుర్తింపు, గౌరవం దక్కుతాయని స్పష్టం చేశారు. చారిత్రక తీర్మానాలతో, డిజిటల్ హంగులతో సాగుతున్న ఈ రెండు రోజుల మహానాడు పండుగలో ప్రతి ఒక్కరూ పసుపు కండువాలతో తరలివచ్చి భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.

## అనుసంధాన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 27)**

2002 నాటి ఓటర్ జాబితాలోని వివరాలను ప్రస్తుత ఓటర్ జాబితాతో అనుసంధానం చేసే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులు ఆదేశించారు. బుధవారం మార్కాపురం పట్టణంలోని భగత్ సింగ్ కాలనీ, అదేవిధంగా మండలంలోని వేములకోట గ్రామంలోని పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ప్రత్యేక ముమ్మర పునర్విమర్శ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడతూ జూన్ 6వ తేదీ నాటికి ఈ ప్రక్రియను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. అంతకుముందు భగత్ సింగ్ కాలనీలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ను ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కాలనీవాసులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట శివరామిరెడ్డి, తాహసిల్దార్ చిరంజీవి, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లాకు తలమానికంగా రామాయపట్నం పోర్టు




ప్రక్రియలో నిర్లక్ష్యం వద్దని, వంద శాతం ఓటర్ల మ్యాపింగ్ లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో అత్యంత పారదర్శకత, నాణ్యత ఉండాలని, నిబంధనల ప్రకారం మ్యాపింగ్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు పరిధిలో చేపడుతున్న నిర్మాణ పనులను, అలాగే చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ వారితో కలిసి రావడం జరిగిందన్నారు. పోర్టు నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని, నిర్మాణ పనులన్నీ శరవేగంగా జరుగుచున్నవని తెలిపారు. నిర్దిష్టమైన గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేసేలా పనులు చేపట్టడం జరుగుచున్నవన్నారు. గ్రామస్థులతో, పోర్టు అధికారులతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియకు సంబంధించిన యాప్ పని విధానాన్ని కూడా పరిశీలించడం జరిగిందని, సంబంధిత యాప్ కూడా బాగా పనిచేస్తున్నదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో దాదాపు 80శాతం మేర స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి కావడం జరిగిందని తెలిపారు. పోర్టు నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఏపి మారిటైమ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాం, తహసిల్దార్ బాల కిషోర్, నవయుగ సంస్థ ప్రతినిధులు, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీశైలంలో జరిగిన మహానాడులో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్





**(షణ్ముఖ వెలుగు, శ్రీశైలం, మే 27)**

మహానాడులో భాగంగా శ్రీశైలం నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమాల్లో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకులు గునుపూడి భాస్కర్ స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డితో కలిసి మహానాడు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన మహానాడు కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో కలిసి పాల్గొని పార్టీ చేపడతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

# మహోన్నత రాజకీయ శక్తి "తెలుగుదేశం"

## మహానాడు వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 27)

తెలుగుజాతిని చైతన్యవంతం చేసి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మహానాయకుడు నందమూరి తారక రామారావు చేతుల మీదుగా ఆవిర్భవించిన మహోన్నత రాజకీయ శక్తి తెలుగుదేశం పార్టీ అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. ఒకప్పుడు "మద్రాసీలు" అనే ముద్రతో తమ ప్రత్యేకతను కోల్పోతున్న తెలుగు ప్రజలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవం ఎంత గొప్పవో ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత పసుపు జెండాదేనని అన్నారు. నందమూరి తారక రామారావు నాటిన ఆత్మగౌరవ వృక్షాన్ని నేడు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన దూరదృష్టి, పరిపాలనా అనుభవం, అభివృద్ధి దృక్పథంతో ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. "సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు" అనే సిద్ధాంతంతో తెలుగుదేశం పార్టీ నలభై ఐదేళ్లుగా పేదల పక్షాన నిలబడి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. అధికారమే లక్ష్యంగా కాకుండా, సామాన్యుడి జీవితంలో వెలుగులు నింపడమే పార్టీ ధ్యేయమని స్పష్టం చేశారు. ఎన్నో రాజకీయ దాడులు, అక్రమ కేసులు, అణచివేతలు ఎదురైనా వెనక్కి తగ్గకుండా ప్రజల కోసం పోరాడటమే తెలుగుదేశం పార్టీ ప్రత్యేకత అని అన్నారు. తెలుగుదేశం పార్టీ వార్షిక మహాసభ అయిన మహానాడు వేడుకలు వినుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయని జీవీ ఆంజనేయులు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు పసుపు తోరణాలు, పార్టీ జెండాలతో కళకళలాడిందని పేర్కొన్నారు. కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహించేందుకు మొత్తం నియోజకవర్గాన్ని 13 క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్‌కు ప్రత్యేక ఇంచార్జిలను నియమించినట్లు తెలిపారు. వినుకొండ టౌన్ పరిధిలోని క్లస్టర్-10 గంగినేని ఫంక్షన్ హాల్, శావల్యాపురం మండలంలోని క్లస్టర్-07 బొందిలపాలెం పంచాయతీ కార్యాలయం, వినుకొండ రూరల్ పరిధిలోని క్లస్టర్-08 కేజీఎల్ ఫంక్షన్ హాల్‌లలో జరిగిన మహానాడు వేడుకలకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా క్లస్టర్ల వేదికల వద్ద పార్టీ జెండాను ఎగురవేసి, అమరజీవి నందమూరి తారక రామారావు విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభల్లో కార్యకర్తలను ఉద్దేశించి భావోద్వేగభరితంగా ప్రసంగించిన జీవీ ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని, కోట్లాది మంది తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలు, చంద్రబాబు నాయుడు సంస్కరణలు, యువనేత నారా లోకేష్ ఆధునిక రాజకీయ చైతన్యంతో నేడు మహానాడు ప్రతి ఇంటా ఒక పండుగలా మారిందని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో కార్యకర్తలు ఎదుర్కొన్న కష్టాలను, వారిపై నమోదైన అక్రమ కేసులను, భౌతిక దాడులను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎన్నో ఇబ్బందులు ఎదురైనా పసుపు జెండాను కాపాడేందుకు కార్యకర్తలు ప్రాణాలకైనా తెగించి నిలబడ్డారని, వారి త్యాగాల వల్లే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. కార్యకర్తలే పార్టీకి అసలైన బలం, వెన్నెముక, ఊపిరి అని కొనియాడారు. మహానాడు-2026 వేడుకలు సరికొత్త రాజకీయ చైతన్యానికి వేదికగా నిలిచాయని, ముఖ్యంగా మహిళా శక్తిని ప్రతిబింబించేలా ఈ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని జీవీ ఆంజనేయులు తెలిపారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నాయకత్వ పటిమను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. యువత, మహిళలు, మేధావులను పార్టీ వైపు ఆకర్షించడంలో లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని, "యువగళం" పాదయాత్ర ద్వారా ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని నింపారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కేడర్‌ను సమన్వయం చేసే లోకేష్ శైలి వల్లే తెలుగుదేశం పార్టీ మరింత పటిష్టమైన యంత్రాంగంగా మారిందని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల వ్యవధిలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం, అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని జీవీ ఆంజనేయులు అన్నారు. రైతులకు నేరుగా లాభం చేకూర్చేందుకు, దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 90 నియోజకవర్గాల్లో అత్యాధునిక రైతు బజార్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న లేపాక్షి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ వారి మూలవేతనాల పై పది శాతానికి పైగా వేతన పెంపు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రజల్లో విశ్వాసం ఏర్పడిందన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగానికి అనుగుణంగా మహానాడును అంతర్జాల మరియు సంకర విధానంలో నిర్వహిస్తున్నామని జీవీ ఆంజనేయులు తెలిపారు. సాంకేతికత మారినా కార్యకర్తల ఉత్సాహం మాత్రం ఏమాత్రం తగ్గలేదని అన్నారు. మహానాడు వేదికగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన "జై తెలుగుదేశం" నినాదం ప్రతి కార్యకర్తలోనూ కొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ పేదల పక్షానే నిలుస్తుందని, కూడు, గూడు, నీడ వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడమే పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం, దూరదృష్టి రాజకీయాలకు తెలుగుదేశం పార్టీనే చిరునామా అని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా క్లస్టర్ల వారీగా జరిగిన మహానాడు వేడుకల వివరాలను జీవీ ఆంజనేయులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. బొల్లాపల్లి మండల పరిధిలోని క్లస్టర్-1 మెల్లవాగు లక్ష్మీ సరస్వతి స్కూల్‌లో బి. వెంకటేశ్వరరెడ్డి, పి. రామచంద్రయ్యల ఆధ్వర్యంలో, క్లస్టర్-2 గూట్లపల్లి సచివాలయం ఎదురుగా ఐ. వెంకటరామయ్య, కె. మస్తాన్ నాయక్ పర్యవేక్షణలో, క్లస్టర్-3 బొల్లాపల్లి అసిస్ట్ కేంద్రంలో పెమ్మసాని నాగేశ్వరరావు, దాసరి కోటేశ్వరరావు బాధ్యతల్లో వేడుకలు ఘనంగా జరిగాయని తెలిపారు. ఈపూరు మండల పరిధిలో క్లస్టర్-4 ముప్పాళ్ల కళ్యాణ మండపంలో కాటం కోటేశ్వరరావు, సూరే కోటేశ్వరరావు నేతృత్వంలో, క్లస్టర్-5 ఈపూరు కళ్యాణ మండపంలో ఈనాలా కోటేశ్వరరావు, ఎన్. కిషోర్ ఆధ్వర్యంలో మహానాడు పండుగ వాతావరణంలో సాగిందని పేర్కొన్నారు. శావల్యాపురం మండల పరిధిలో కార్యకర్తల కోలాహలం మిన్నంటిందని, క్లస్టర్-6 నరసరావుపేట రోడ్డు శివశక్తి గెస్ట్ హౌస్‌లో గాడిపూడి విశ్వనాథం, జి. హనుమంతరావుల నేతృత్వంలో, క్లస్టర్-7 బొందిలపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద యరమసు కోటేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వర్లు, చింతా గంగయ్యల సంయుక్త పర్యవేక్షణలో కార్యక్రమాలు అద్భుతంగా జరిగాయని చెప్పారు. వినుకొండ రూరల్ పరిధిలో క్లస్టర్-8 కేజీఎల్ ఫంక్షన్ హాల్‌లో ముత్తినేని ఏడుకొండలు, మద్దుకూరి రాంబ్రహ్మం, దరివేముల సుబ్బయ్యల బాధ్యతల్లో, క్లస్టర్-9 శారదాంబ ఫంక్షన్ హాల్‌లో మక్కెన కొండలు, మదినేని ఆంజనేయులు ఆధ్వర్యంలో వేలాది మంది కార్యకర్తలు హాజరై మహానాడును విజయవంతం చేశారని వివరించారు. వినుకొండ టౌన్ పరిధిలోని క్లస్టర్-10 గంగినేని ఫంక్షన్ హాల్‌లో పి.వి. సురేష్, సౌదాగర్ జాని, గట్టుపల్లి శ్రీను పర్యవేక్షణలో, క్లస్టర్-11 కేఎస్ ఫంక్షన్ హాల్‌లో ప్రత్తి పూర్ణచంద్రరావు, చల్లా షమీమ్ ఖాన్ ఆధ్వర్యంలో పట్టణం మొత్తం పసుపుమయంగా మారిందన్నారు. నుజెండ్ల మండల పరిధిలో క్లస్టర్-12 ఇనవోలు సహకార సంఘ భవనం పక్కన ముంద్రు సుబ్బారావు, వంకాయలపాటి పేరయ్య, రావుల బుజ్జి ఆధ్వర్యంలో, క్లస్టర్-13 నుజెండ్ల జెనిత్ స్కూల్‌లో బ్యాచు అంజిరెడ్డి, సోమెపల్లి బ్రహ్మయ్య, గంగినేని ఆంజనేయులు, లగడపాటి సూరిల ఇంచార్జ్ బాధ్యతల్లో కార్యక్రమాలు శాంతియుతంగా, క్రమశిక్షణతో ముగిశాయని తెలిపారు. చివరగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, మహానాడు మొదటి రోజు కార్యకర్తల స్పందన చూస్తుంటే పార్టీ పట్ల వారికి ఉన్న నిబద్ధత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రెండో రోజు మహానాడులో రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన కీలక రాజకీయ, ఆర్థిక, సామాజిక తీర్మానాలు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. అలాగే పార్టీ అగ్రనేతల దిశానిర్దేశక ప్రసంగాలు కార్యకర్తలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి కార్యకర్త, నాయకుడు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు తప్పనిసరిగా తమ పరిధిలోని క్లస్టర్ మహానాడు వేదికలకు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని, తెలుగుదేశం పార్టీ ఔన్నత్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పేలా అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.

# వినుకొండలో 'మహానాడు' తొలిరోజు వేడుకలు సక్సెస్

## భారీగా తరలి వచ్చిన తెలుగుదేశం కుటుంబ సభ్యులు

## వెల్లువెత్తిన పసుపు సైన్యం ఉత్సాహం





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 27)

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మహానాడు' పండుగ తొలిరోజు వేడుకలు వినుకొండ నియోజకవర్గంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నియోజకవర్గ పరిధిలోని 13 క్లస్టర్లలో నిర్వహించిన ఈ వేడుకలకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. బుధవారం ఉదయం 8 గంటలకే క్లస్టర్ వేదికలన్నీ పసుపు సైన్యంతో కళకళలాడాయి. కార్యకర్తలంతా పసుపు కండువాలు, పచ్చ చొక్కాలు ధరించి తరలిరావడంతో నియోజకవర్గమంతా పసుపుమయంగా మారింది.

**అమరులకు నివాళులు.. ఆకట్టుకున్న అధినేతల ప్రసంగాలు...**

కార్యక్రమం ప్రారంభంలో పార్టీ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు కార్యకర్తలు, నాయకులు ఘనంగా నివాళులర్పించి అంజలి ఘటించారు. మహానాడు క్లస్టర్ వేదికల వద్ద ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ (రాజుణ) స్క్రీన్ల ద్వారా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రసంగాలను ప్రత్యక్ష ప్రసారం చేశారు. సామాన్యులకు సైతం తెలుగుదేశం పార్టీ ఎలా అండగా నిలుస్తుందో వివరించిన అధినేతల ప్రసంగాలు, పార్టీ ప్రగతిపై రాష్ట్ర అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

**విశేషంగా తరలివచ్చిన మహిళా లోకం....**

ఈ మహానాడు వేడుకల్లో 'స్త్రీ శక్తి' చాటేలా మహిళలు ఊహించని స్థాయిలో పెద్ద ఎత్తున తరలిరావడం విశేషం. గ్రామ, మండల స్థాయి నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు అందరూ ఐకమత్యంతో ప్రతి ఒక్కరినీ కలుపుకుంటూ ఈ పండుగను విజయవంతం చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నిర్వాహకులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సభకు వచ్చిన అభిమానులు, కార్యకర్తల కోసం తాగునీరు, భోజన వసతులతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారు. దీంతో ప్రాంగణాలన్నీ సాయంత్రం 5 గంటల వరకు జనసందోహంతో కిక్కిరిసిపోయాయి.

**ఎన్టీఆర్ జయంతికి తరలి రావాలని జీవీ ఆంజనేయులు పిలుపు...**

తొలిరోజు వేడుకలు ఘనంగా ముగియగా, మే 28వ తేదీ (గురువారం) ఉదయం నుంచి మహానాడు రెండో రోజు వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర కమిటీల తీర్మానాలు, పార్టీ భవిష్యత్తుపై అధినాయకత్వ ఆదేశాలు, కీలక నిర్ణయాలను ప్రకటించనున్నారు. ముఖ్యంగా తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు, అన్న నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు రెండో రోజు మహానాడులో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఎన్టీఆర్ జయంతి ఉత్సవాల్లో నియోజకవర్గంలోని నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానాడును మరింత విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు.

# బాలసుబ్రహ్మణ్యం పేరుతో కళా పరిషత్ ఏర్పాటు చేయడం అభినందనీయం

గొప్ప గాయకుడు బాలసుబ్రమణ్యం

ఎమ్మెల్యే జూలకంటి

స్వర నీరాజనం పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 27)

మాచర్ల పట్టణంలో గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం పేరుతో కళాపరిషత్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పాటల పోటీలు నిర్వహించడం అభినందనీయమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో పాటల పోటీల వాల్పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. జూన్ 7వ తేదీన ఆదివారం మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో సినిమా పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కళా పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ జాన్ ఖాన్, మాగులూరి రాంబాబులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజబోయన మదు యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్, వజ్రం నాయక్, కళ్లం రామంజిరెడ్డి, కొండలు, తదితరులు ఉన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

## ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 27)

నియోజకవర్గ ప్రజలకు, ముస్లిం సోదర సోదరీమణులకు ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన బక్రీద్ పండగ విశిష్టతను వివరించారు. త్యాగానికి, దైవభక్తికి బక్రీద్ పండగ నిలువెత్తు రూపమని ఆయన కొనియాడారు. అల్లాహ్ ఆదేశానుసారం తన ఏకైక కుమారుడిని సైతం త్యాగం చేయడానికి సిద్ధపడిన ప్రవక్త ఇబ్రహీం గొప్ప త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండగను జరుపుకుంటారని తెలిపారు. ఈ పండగ కేవలం ప్రార్థనలకే పరిమితం కాదని, తమకు ఉన్నదానిలో పేదలకు "కుర్బానీ (దానం) ఇచ్చి ఆదుకునే గొప్ప సామాజిక బాధ్యతను అలవరుస్తుందని పేర్కొన్నారు. వినుకొండ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులంతా ఈ త్యాగ నిరతిని, సోదరభావాన్ని చాటుతూ పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, అల్లాహ్ ఆశీస్సులు అందరి పై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# క్విస్ స్కూల్ ఉపాధ్యాయుడికి ఎన్‌సీసీ ఏఎన్‌వోగా పదోన్నతి అభినందించిన యాజమాన్యం

ట్రైనింగ్, ఇంటర్వ్యూ అనంతరం ఎంపిక




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 27)

ఒంగోలు క్విస్ హైస్కూల్ లో ఎన్ సీసీ కేర్ టెకర్ గా వ్యవహరిస్తున్న బి రామాంజనేయులు ఏఎన్‌వోగా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఎన్‌సీసీ ఆంధ్రా బెటాలియన్ 34వ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ మోహన్ ఏఎన్ వో ర్యాంక్ చిహ్నాలను అధికారికంగా బి రామాంజనేయులు యూనిఫాంకి పిన్ చేశారు. ఈ సందర్భంగా బి రామాంజనేయులను విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి దేవి అభినందించారు. ఎన్ సీసీ పట్ల నిబద్ధతతో కష్టపడి ఇంటర్వ్యూ తదితర అంశాలను ఎదుర్కొని ఈ స్థాయికి రావడం ఎంతో ఆనందంగా ఉందని సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. విద్యార్థులకు ఎన్ సీసీతో క్రమశిక్షణ అలవాటు అవుతుందని అందుకే విద్యాసంస్థల్లో నైపుణ్యం కలిగిన ఎన్ సీసీ ఆఫీసర్లతో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. సర్టిఫికేషన్లు చేసి, ర్యాంక్ లను పొందాలనేది ప్రతి ఒక క్యాడెట్ జీవితంలో గర్వించదగిన క్షణం అని, ఆ మేరకు క్విస్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఎన్ సీసీ సిబ్బంది, విద్యార్థులు ప్రత్యేకమైన శిక్షణ తీసుకుంటున్నారని, అంకిత భావంతో దేశ సేవలో పాల్గొనేందుకు పాటుపడుతున్నారన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో క్విస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపల్స్ శ్రీనివాసరావు, కమలేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పుట్టుక తెలుగువారి సంక్షేమం కోసమే
# వర్చువల్ మహానాడు ఒక సెన్సేషనే
# అన్ని వర్గాల అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 27)

తెలుగువారి సంక్షేమమే ధ్యేయంగా స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. బుధవారం అద్దంకిలోని కామేపల్లి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ మొదటిసారి అధికారంలోకి రాగానే అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చి ఈ దేశానికే ఒక సందేశం ఇచ్చారని గుర్తు చేశారు. అమెరికా-ఇరాన్ యుద్ధ

ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



వాతావరణం నేపథ్యంలో పీఎం మోడీ పిలుపు మేరకు తెదేపా మహా పండుగ మహానాడును వర్చువల్‌గా జరుపుకున్నా కూడా అదో సెన్సేషనే అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తిగా తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు నారా లోకేష్ ప్రకటించడం హర్షణీయమన్నారు. మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే అన్న విషయం మరోసారి రుజువయ్యిందని గొట్టిపాటి తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన మాటకు కట్టుబడి దేశంలో ఎక్కడాలేని విధంగా రూ.33 వేల కోట్లతో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రూ.10,000 కోట్లు బడి ఈడు పిల్లలకు ఇచ్చామని, మహిళలకు ఉచిత బస్, గ్యాస్ తో పాటు విద్యా వ్యవస్థ బలోపేతానికి 16,000పైగా టీచర్ పోస్టులను భర్తీ చేశామన్నారు. ఇంధన శాఖలోనూ 625 పోస్టుల భర్తీకి ఇప్పటికే క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి చెప్పారు. వీవర్స్‌కు కూడా గత రెండు నెలల నుంచి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. అదే విధంగా అర్హత



కలిగిన ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50కే విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. విచ్ఛిన్నం చేద్దామనుకున్నోళ్లు అడ్రస్ లేకుండా పోయారు. తెలుగుదేశం పార్టీని విచ్ఛిన్నం చేద్దామని ప్రయత్నించిన ఎందరో ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో తెలుగుదేశం కార్యకర్తలను, నాయకులను చాలా ఇబ్బంది పెట్టారన్నారు. పార్టీని విచ్ఛిన్నం చేద్దామని విఫలమై 11 సీట్లకే పరిమితం అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబును జైల్లో పెట్టిన జగన్ పార్టీని ప్రజలే భూస్థాపితం చేశారని తెలిపారు. ఎన్నో విపత్తులను టీడీపీ తట్టుకుని నిలిచిందన్నారు. లక్ష్మీ పార్వతి రూపంలో వచ్చిన విపత్తు నుంచి చంద్రబాబు గట్టెక్కించారని చెప్పారు. టీడీపీ చేసిన మంచి ప్రజల్లోకి వెళ్తే తమకు నష్టమని వైసీపీ నేతలు కపట నాటకాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలను నిత్యం మోసం చేస్తూ తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, మైనారిటీ, అన్ని వర్గాల అభ్యున్నతి, అభివృద్ధి తెలుగుదేశంపార్టీతోనే సాధ్యమని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వర్చువల్ విధానంలో క్లస్టర్ల ద్వారా పాల్గొనే కొత్త తరహా మహానాడు విజయవంతంగా నడుస్తోందని హర్షం వ్యక్తం చేశారు.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 27)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా బుధవారం విద్యార్థులతో ముందుగా నీతి కథలు జాతీయ నాయకుల జీవిత చరిత్రలు మొదలగు పుస్తకాలు చదివించి అనంతరం పిల్లలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసే క్రమంలో వారికి స్పీడ్ వాక్ పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు స్వర్గీయ చిరిగి సాహెబ్ (తాత) స్వర్గీయ మహ్మద్ హుస్సేన్ (నాన్న) వారి ఇరువురి పేరు మీద వారి కుమారుడు కరిముల్లా విద్యార్థులకు డైరీ మిల్క్ కేక్స్, మజ్జిగ ప్యాకెట్లు అందించి పిల్లల ప్రేమకు పాత్రులైనారు. వారికి గ్రంథ పాలకుడు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మొత్తం 46 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలియజేశారు.

## సందడిగా మహానాడు వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 27)


మహానాడు సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బుధవారం మహానాడు వేడుకలు టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో కోలాహలంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ దామచర్ల ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హైబ్రిడ్ విధానం ద్వారా మండలంలోని నాయకులు, కార్యకర్తలు ముఖ్య టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు,వివిధ మంత్రుల ప్రసంగాలను ఆన్లైన్ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో దాదాపుగా 2000 మంది పాల్గొన్నారు. మహానాడు కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలకు అభిమానులకు భోజన వసతులు కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, మండల టిడిపి నాయకులు కొండ్రగుంట శ్రీనివాసరావు, కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, అనుమోలు రాజా రవీంద్ర, గుమ్మల్ల వెంకట్రావు, మండవ మురళీమోహన్, ఉన్నం శ్రీనివాసరావు, గట్టి బోయిన మల్లికార్జున, మోరుబోయిన మాల్యాద్రి, తానికొండ మహేంద్ర, అనుమోలు సుధాకర్ బాబు, పిల్లి వెంకట్ నారాయణరెడ్డి, మన్యం రమణయ్య, ఉన్నం కొండలరావు, వడ్డే మాల్యాద్రి, నంది కనుమ బ్రహ్మయ్య, దాసరి కృష్ణారావు, మన్యం మల్లికార్జునరావు, పల్లపోతు రమేష్ బాబు, వెంకట్రావు, టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పండుగలా మహానాడు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, మే 27)

మండలంలో పండుగ వాతావరణంలో టీడీపీ మహానాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. 27, 28 తేదీల్లో స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో భాగంగా, క్లస్టర్ 12 (అయినవోలు), క్లస్టర్ 13 (నూజెండ్ల) పరిధిలో జరిగిన మహానాడు కార్యక్రమాల్లో వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెండు చోట్లా ఏర్పాటు చేసిన వేదికలపై కార్యకర్తలు, అభిమానులను ఉద్దేశించి మీసాల మురళి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ "సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు" అనే సిద్ధాంతంతో అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ, దేశ రాష్ట్ర అభివృద్ధిలో ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుల సమర్థవంతమైన నాయకత్వంలో పసుపు దళానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు, రెండు రోజుల పాటు జరిగే ఈ మహానాడు ఉత్సవాలను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని, ఆయా క్లస్టర్ల పరిధిలోని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పసుపు పండుగను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అయినవోలు కార్యక్రమంలో 12 క్లస్టర్ ఇంచార్జి గుర్రపు నాయుడుపాలెం సొసైటీ అధ్యక్షులు ముంద్రు సుబ్బారావు, నూజెండ్ల జడ్పిటిసి సుబ్బులు రామయ్య, అయినవోలు నీటి సంఘాల రావుల బుజ్జి, యూనిట్ ఇంచార్జ్ రెవెళ్ల బుల్లయ్య, అయినవోలు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, కార్యక్రమాల్లో స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, డిఎల్‌డిఏ ఉమ్మడి గుంటూరు జిల్లా చైర్మన్ నూజెండ్ల క్లస్టర్ ఇంచార్జ్, నూజెండ్ల సొసైటీ అధ్యక్షులు బచ్చు అంజిరెడ్డి, నూజెండ్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంగినేని బాబు, గంగినేని ఆంజనేయులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అనుముల సుబ్బారెడ్డి, రొడ్డా వీరాంజరెడ్డి, గంగినేని రాఘవ, సోమేపల్లి బ్రహ్మయ్య, కుంట కోటిరెడ్డి, మరిడి సురేష్, నక్క బుల్లేష్ రెడ్డి, మదమంచిపాడు దేవస్థానం చైర్మన్ పోక సుబ్బారావు, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గర్ణపూడి ఈశ్వరయ్య, మాజీ సర్పంచి పాలెపోగు బాల గురవయ్య, నిడమాను శ్రీనివాసరావు, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు బత్తుల గోవిందరాజులు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## వైశ్య జాతిని కించపరిస్తే సహించం

**పంచ ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలి**

**ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ**



(షణ్ముఖ వెలుగు, మంగళగిరి, మే 27)

ఆర్యవైశ్య జాతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పంచ ప్రభాకర్ పై ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ వాసవీ మాత సంతతిగా ఆర్యవైశ్యులు త్యాగం, దానం, దేశభక్తికి ప్రతీకలని పేర్కొన్నారు. వాసవీమాత అగ్నిప్రవేశ సమయంలో 102 గోత్రాల వైశ్యులు ప్రాణత్యాగం చేశారని, గాంధీజీ ఉద్యమాల నుంచి పుల్వామా అమరవీరుల కుటుంబాలకు సహాయం చేయడం వరకు వైశ్య సమాజం ఎల్లప్పుడూ ముందుంటుందని గుర్తు చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరిస్తూ సమాజ సేవలో వైశ్యుల పాత్ర అపారమైనదని ఆయన కొనియాడారు. వ్యాపారాల ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ, ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తూ, దేవాలయాలు, పాఠశాలలు, సత్రాలు నిర్మిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న తమ జాతిని అవమానించడం తీవ్రంగా ఖండించదగిన విషయమన్నారు.

ప్రధాన డిమాండ్లు : 24 గంటల్లో క్షమాపణ : పంచ ప్రభాకర్ తన వ్యాఖ్యలకు 24 గంటల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని, వాసవీమాత ఆలయం వద్ద క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు.

పోలీస్ కేసు నమోదు : సామాజిక వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన ఆయనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాలన్నారు.

పార్టీ నుండి బహిష్కరణ : సంబంధిత రాజకీయ పార్టీ ఆయనను తక్షణమే బహిష్కరించాలని కోరారు. వైశ్య సమాజం ఎల్లప్పుడూ శాంతిని కోరుకుంటుంది. కానీ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను మాత్రం ఎంతమాత్రం సహించబోం. చట్టబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో మా పోరాటం కొనసాగిస్తామన్నారు.

## చిన్నారి మురారి కుటుంబానికి అండగా ఉంటాం

**కేశవరపు జాలిరెడ్డి**



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 27)

మండల పరిధిలోని చాకిచెర్ల పెద్ద పట్టపు పాలెం గ్రామానికి చెందిన సున్నపు కొండయ్య కుమారుడు మురారి (6) ఇటీవల పాము కాటుకు గురై మరణించడం జరిగింది. బుధవారం వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలి రెడ్డి చనిపోయిన మురారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి అండగా ఉంటామని, వారి పిల్లల చదువు విషయంలో సహకారం అందిస్తామని ధైర్యం చెప్పడం జరిగింది. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ కొక్కిలగడ్డ వెంకటకృష్ణారావు, సోమయ్య, జయరాజు, రామాల కృష్ణారెడ్డి, పీతా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన కోశాధికారిగా కసుకుర్తి సందీప్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 27)

ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా బ్రాంచ్ ఒంగోలు భాగ్యనగర్ సంఘ భవనం నందు బుధవారం సాయంత్రం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా, పట్టణ కార్యవర్గం, సభ్యులందరు హాజరయ్యారు. ముఖ్య అజెండా తీర్మానంలో ప్రకాశం జిల్లా సంఘంలో కోశాధికారి ఖాళీ ఏర్పడినందు వలన పట్టణ సంఘంలో పని చేయుచున్న సహాయ కాదర్శిని జిల్లా కోశాధికారిగా కసుకుర్తి సందీప్‌ని కోప్షన్ చేయడమైనది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు మల్లేశ్వరావు హాజరయ్యారు. ఈ సమావేశమును జిల్లా అద్యక్షులు కోమటిగుంట వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. గతంలో కోశాధికారిగా గోసు సుబ్బరాయుడు అనుకోని కారాణాల వలన జిల్లా సంఘం నుండి స్వచ్ఛందంగా రాజీనామా చేసీ తప్పుకున్నాడు. ఖాళీ ఏర్పడినందున కసుకుర్తి సందీప్ ని ఏకగ్రీవంగా కోప్షన్ చేసి ఎన్నిక చేయడమైనది.

# ఒంగోలు అపార్ట్మెంట్‌లో దేశం మహిళల




**మాలా మాదిగోళ్లు మాతో ఉండకూడదంటు**
**తాలూకా ఎస్ఐలపై తిరగబడ్డ దేశం మహిళలు**
**రెండు వారాలైన కమ్మ మహిళల పై కేసు కట్టని తాలూకా సిఐ**
**తాలూకా పోలీస్ స్టేషన్ ముందు దళిత నేత నీలం ఆధ్వర్యంలో**
**దేశం కమ్మని మహిళను అరెస్టు చేయాలని ఆందోళన**
**ఎస్పీ ఆదేశాలతో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 27)

ఒంగోలు ఎస్పీ ఆఫీసుకు కూత వేటు దూరంలో ఉన్న అపార్ట్మెంట్లో అంటరానితనం పాటిస్తూ మాలా మాదిగోళ్ళు అపార్ట్మెంట్లో ఉండటానికి వీల్లేదని విచారణకు వెళ్లిన తాలూకా ఎస్ఐలపై తిరగబడ్డ దేశం కమ్మని మహిళా ముఠాను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆధ్వర్యంలో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ ముందు బుధవారం నిరసన కార్యక్రమం జరిగింది. సందర్భంగా ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ పెయ్యాల తిరపతి స్వామి అను మంగమూరుకు చెందిన దళితుడు మంగమూరు రోడ్ లోనే ప్రగతి నగర్ మీ= అపార్ట్మెంట్లో ప్లాట్ నెంబర్ 602 ను 49 లక్షలకు కొనుక్కున్నాడు. ఈ ప్లాటు అమ్మే నా వ్యక్తి కూడా శివరాం ప్రసాద్ ను కమ్మ కులానికి చెందిన వారె కొనుగోలు చేసిన ప్లాట్ ను ఫిబ్రవరి నెల 16వ తేదీన రిపేరు చేయించుకుంటుండగా 601ప్లాట్ లో ఉంటున్న మలినేని సత్యవతి ప్లాట్ నెంబర్ 204 లో గల గడ్డం శైలజ లు ప్లాట్ కొనుక్కున్న తిరుపతి స్వామిని మాల మాదిగలు ఈ అపార్ట్మెంట్లో కొనటానికి లేదు మాతో పాటు ఉంటానికి లేదు అంటూ బెదిరించారు. మరలా సత్యవతి, గడ్డం శైలజ, సీతా మహాలక్ష్మి అనువారు ఫిబ్రవరి 25న తిరపతి స్వామిని సిగ్గు లజ్జా లేదా ఎన్నిసార్లు చెప్పాలని తిడుతుండగా అదే అపార్ట్మెంట్లో ఉండే మహిళలు కొందరు తిరపతి స్వామికి సర్ది చెప్పి పంపించారు. తిరపతి స్వామి ని అప్పటినుండి దేశం మహిళలు కులం పేరుతో తిడుతూ అవమానిస్తూ బెదిరిస్తూనే ఉన్నారు. ఏప్రిల్ ఒకటవ తేదీన గృహప్రవేశం చేసిన తిరుపతి స్వామిని అతని భార్య రాదను మీరు మా వైపు రాకూడదు మధ్యలో గోడ కడుతామంటూ మీ మాల మాదిగోళ్ళ మొఖాలు మాకు కనపడకూడదంటూ కమ్మని మహిళలు కిరాతకంగా తిట్టారు. మరలా ఏప్రిల్ ఏడవ తేదీన రౌడీ షీటర్ నడిపినేని ప్రతాప్ ను తీసుకొని వచ్చి ప్లాటు ఖాళీ చేయకపోతే మీ అంత చూస్తామని బెదిరించారు. అయినా అవమానాలను దిగమింగుతూ సర్దుకొని పోతున్న తిరుపతి స్వామి తమ బంధువుల తో కలసి మాపై ఎందుకు ఇంత అన్యాయంగా ప్రవర్తిస్తున్నారని అడిగితే ఇది కమ్మల అపార్ట్మెంట్ మాల మాదిగోళ్ళ ఇక్కడ ఉంటానికి మేము ఒప్పుకోము అంటూ బెదిరించారు. తర్వాత గడ్డం శ్రీనివాసరావు అను కమ్మ సంఘం నాయకుడు తిరుపత స్వామి కి ప్లాట్ అమ్మిన శివరాం ప్రసాద్ కు ఫోన్ చేసి నీకు కమ్మ వాళ్ళు ఎవరు దొరకలేదా అంటూ బెదిరించారు. అపార్ట్మెంట్లో జరుగుతున్న అగ్రకుల అంటరానితనం పై స్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 10వ తేదీన మరలా కమ్మ సంఘం మహిళా నాయకురాళ్లు నడిపినేని ప్రతాప్ మరియు గడ్డం శ్రీనివాసరావు అను వారితో కలిసి తిరపతి స్వామి భార్య కొడుకు వారి బంధువులపై మరొకసారి అధికార బాప్టికం ప్రదర్శించారు. తిరుపతి స్వామి ఈనెల 13వ తేదీన తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే మొదట మహిళా ఎస్సై యాస్మిన్ ను తరువాత సెక్టార్ ఎస్సై చౌడయ్య పై దేశం కమ్మని మహిళలు తిరగబడ్డారు. మీ సంగతి తెలుస్తామని డ్యూటీలో ఉన్న ఎస్సైలను కనికరం లేకుండా కండకావరంతో బెదిరించారు. అంతట ఎస్సైలు కక్కలేక మింగలేక భయపడి తాలుక సీఐ విజయ్ కృష్ణకు జరిగిన దాని గురించి వివరించారు. అధికార పార్టీ సామాజిక వర్గానికి చెందిన తాలూకా సిఐ విజయ్ కృష్ణ వెళ్లి కమ్మని మహిళలతో మాట్లాడిన చట్టాల గురించి వివరించిన శాంతించకపోగా రెచ్చిపోయారు. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు, అంటూ సీఐ కి ఎదురు తిరిగారు. అంతట తాలూకా సిఐ విజయ్ కృష్ణ కేసు కడతానని బాధితుడికి చెప్పి సెలవు పై వెళ్లారు. అంతట తాలూకా సెక్టర్ ఎస్సై చౌడయ్య కేసు కడతానంటూ ఎస్పీతో మాట్లాడాలంటూ డిఎస్పి కి చెప్పాలంటూ అంటున్నారు . తర్వాత మార్టూరు మండలం దేగరమూడి లో అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపన విషయంలో దళిత యువకులు జ్యోతి పోతులూరి, అల్లాడి ప్రమోద్ కుమార్ లను దేశశీ నాయకుల సమక్షంలో మోకాళ్లతో తొక్కి అరికాళ్ళ కోటింగ్ ఇచ్చి భాదిలి పై ఒంగోలు రూరల్ సిఐ గా ప్రస్తుతం తాలూకా ఇన్చార్జి సిఐ గా ఉన్న శేషగిరిరావు తమ కులానికి చెందిన మహిళలపై కేసు కట్టనీయకుండా అడుగడుగునా అడ్డుకున్నారన్నారు. బుధవారం ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ ముందు దేశం కమ్మ సంఘం ముఠాను అరెస్టు చేయాలని కేసు నమోదు చేయకుండా అలసత్వం వహించిన తాలూకా ఇన్చార్జి సీఐ శేషగిరిరావును, సెక్టార్ ఎస్సై చౌడయ్యను సస్పెండ్ చేయాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పత్రా బంగారం, మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, బాధితుడు పెయ్యాల తిరపతిస్వామితో పాటు మరికొందరున్నారు.

## ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి రాజాబాబు**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 27)

జిల్లాకు సంబంధించి ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం ఒంగోలు నగరంలోని మామిడిపాలెంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఇవిఎం) గోదాములను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి గోదాములకు వేసిన సీళ్లను పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి శ్రీధర్‌రెడ్డి, కలెక్టరేట్ సూపరింటిండెంట్ శ్రీనివాసరావు, ఇతర రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఊరటనిచ్చిన మంత్రి గొట్టిపాటి చొరవ

**సంతమాగులూరు మండలంలో**
**102 వ్యవసాయ విద్యుత్ బోర్లకు**
**25 నూతన ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు**







(షణ్ముఖ వెలుగు, సంతమాగులూరు, మే 27)

మండలంలోని రైతులకు సాగునీటి అవసరాల కోసం విద్యుత్ సౌకర్యాలను మెరుగుపర్చే దిశగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో 102 వ్యవసాయ విద్యుత్ బోర్లకు అవసరమైన 25 నూతన ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయబడినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని కుందుర్రు, మామిళ్లపల్లి, పరిటాలవారిపాలెం, మిన్నేకల్లు, ఎల్చూరు, వెల్లలచెరువు, బండివారిపాలెం, కోప్పరం, తంగేడుమల్లి గ్రామాలకు చెందిన రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు కేవలం నెల రోజుల వ్యవధిలోనే రైతులకు అవసరమైన 25 ట్రాన్స్ఫార్మర్ల మంజూరు ప్రక్రియ పూర్తి చేసి, విద్యుత్ కనెక్షన్లు సులభతరంగా కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం నాడు స్థానిక 33/11 కేవీ కొమ్మాలపాడు విద్యుత్ ఉపకేంద్రం వద్ద రైతులకు ట్రాన్స్ఫార్మర్లు ఒకే విడతగా అందజేశారు. అనంతరం ట్రాన్స్ఫార్మర్లను రైతుల పొలాలకు తరలించారు. ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యను వెంటనే పరిష్కరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి ,విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నల్లూరి మస్తాన్‌రావు, మార్టూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం సురేంద్ర బాబు, సంతమాగులూరు ఏఈ దీపక్, విద్యుత్ శాఖ సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీని ప్రారంభించిన శిద్దా సుధీర్‌కుమార్



(షణ్ముఖ వెలుగు, దర్శి, మే 27)

దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీని బుధవారం యువపరిశ్రమిక వేత్త, గెలాక్సీ గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శిద్ధా సుధీర్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం శాలువాతో సుధీర్ కుమార్‌ని కంపెనీ ప్రతినిధులు శంకరనారాయణ, శ్రీధర్ కేశవరెడ్డి లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాచమల్లు జాగ్రత్త

**నీ వాళ్ళు షర్మిలమ్మను విమర్శిస్తే నీ రాజకీయ జీవితానికి చెల్లు**
**ఆడ లేక మద్యలో ఓడన్న చందంగా వైసీపీ నాయకుల తీరు**
**వైయస్ రాజశేఖర్‌రెడ్డి వ్యక్తిత్వాన్ని**
**కూటమి నేతల హననం చేస్తున్న నోరు మెదపని వైసిపి నేతలు**
**వైసీపీ టీడీపీ పై ధ్వజమెత్తిన జిల్లా కాంగ్రెస్ నేతలు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 27)




గత వారం రోజులుగా తెలుగుదేశం పార్టీ కూటమి నేతలు వైయస్ రాజశేఖర్‌రెడ్డి వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తుంటే నోరు మెదపని వైసిపి నాయకులు నిరంతరం దివంగత మహానేత వైయస్సార్ ఆశయ సాధన కోసం పనిచేస్తున్న వైయస్ షర్మిల రెడ్డిని విమర్శించడం తగదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్న చందంగా దివంగత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన జగన్ పార్టీ రాజశేఖర్‌రెడ్డి వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ గత వారం రోజులుగా కూటమి నేతలు విమర్శలు గుప్పిస్తుంటే నోరు మెదపకుండా షర్మిలమ్మను వ్యక్తిగతంగా నిందిస్తూ ప్రొద్దుటూరుకు చెందిన వైసిపి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి విమర్శించడం తగదన్నారు. రాచమల్లు జాగ్రత్త నీ ఒళ్ళు... షర్మిలమ్మను విమర్శిస్తే నీ రాజకీయ జీవితం చెల్లు అని సైదా తీవ్రంగా విమర్శించారు. ఆడ లేక మద్దెల దరువు చందంగా వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర కేకేసి చైర్మన్ కైపు వెంకట్ కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నం ప్రసన్నరాజులు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డిని విమర్శిస్తున్న తెలుగుదేశం నేతల్ని విమర్శించడం చేతగాక షర్మిలమ్మ విమర్శించడం వైసీపీ నాయకులకే చెల్లిందన్నారు. మరల మరొకసారి ఇలా వైఎస్ షర్మిలమ్మను విమర్శిస్తే ప్రత్యక్ష చర్యలకు కాంగ్రెస్ పార్టీ దిగవలసి ఉంటుందని, అలాగే తెలుగుదేశంపార్టీ, కూటమి నేతలు దివంగత మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచే చర్యలను మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడ్రుకుంట సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, షేక్ రసూల్, కేకేసి రాష్ట్ర కార్యదర్శి సుధీర్‌వర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట్ నరసయ్య, జిల్లా పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నాయకులు ఉంగరాల శీను, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శాలివాహన సంఘ జిల్లాస్థాయి ప్రతిభా పురస్కారాలు ప్రధానం

**పట్నం నరసింహం**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 27)

గురువారం మార్కాపురం కంభం రోడ్ లో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు పదవ తరగతిలో జిల్లా స్థాయిలో ప్రతిభ సాధించిన శాలివాహన విద్యార్థినీ, విద్యార్థులకు శాలివాహన సంఘ ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందని శాలివాహన సంఘ నాయకులు, టీచర్ పట్నం నరసింహం అన్నారు. 2026 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 550 కి పైన మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మార్కాపురం జిల్లా శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. మార్కాపురం కొత్త జిల్లా ఏర్పడిన తర్వాత చేస్తున్న మొట్టమొదటి కార్యక్రమమని, ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, శాలివాహన సంఘ నాయకులు, కుల సంఘ పెద్దలు, మహిళా ప్రతినిధులు, బంధుమిత్రులు అందరూ హాజరై ప్రతిభ సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించి, ఆశీర్వదించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# బద్వేల్‌లో వైభవంగా ‘మహానాడు’

## పసుపుమయమైన రాఘవేంద్ర గ్రాండ్ కళ్యాణమండపం





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 27)

బద్వేల్ పట్టణంలో మహానాడు వేడుకలు అంబరాన్నంటాయి. మహానాడు అత్యంత వైభవంగా, జనసందోహం మధ్య ఈ కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక రాఘవేంద్ర గ్రాండ్ కళ్యాణమండపం వేదికగా జరిగిన ఈ మహానాడు కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. కళ్యాణమండపం పరిసరాలన్నీ పసుపు తోరణాలు, జెండాలతో నిండిపోయి, ఒక పసుపు సాగరాన్ని తలపించాయి. కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం టిడిపి జెండాను ఎగరవేశారు, ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిథులుగా రాయలసీమ జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి తుగ్గలి నాగేంద్ర హాజరయ్యారు, ముందుగా ముఖ్య నాయకులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనంతరం తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు, నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బద్వేల్ చరిత్రలోనే నిలిచిపోయేలా ఇంతటి భారీ ఎత్తున మహానాడు జరగడం గర్వకారణం. కార్యకర్తల ఉత్సాహమే పార్టీకి కొండంత బలం అని మంచూరు సూర్యనారాయణరెడ్డి అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలుతో నిండిపోయిన కళ్యాణమండపం ౹ఈ మహానాడు కార్యక్రమానికి బద్వేల్ పట్టణం నలుమూలల నుండి దాదాపు 3,000 మందికి పైగా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. కళ్యాణమండపం లోపల, బయట ఎటు చూసినా కార్యకర్తల కోలాహలమే కనిపించింది. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మహానాడు ఇంత పెద్ద ఎత్తున విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు. రాఘవేంద్ర గ్రాండ్ కళ్యాణమండపం పసుపు కలర్‌తో కలకలలాడుతూ నిండిపోవడం కార్యకర్తల ఐక్యతకు, పట్టుదలకు నిదర్శనమని ఆయన కొనియాడారు. పార్టీ బలోపేతానికి డిజిటల్ వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని వారు వివరించారు, గ్రామ స్థాయి నుంచి సోషల్ మీడియా వరకు పార్టీ సిద్ధాంతాలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే మహానాడు తీర్మానాలు పార్టీ భవిష్యత్ కార్యాచరణ పై నాయకులు కార్యకర్తలకు దృశ్యాన్ని ఉద్దేశం చేశారు, పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై పోరాడేందుకు ఈ మహానాడు ఒక దిక్సూచిలా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తల నినాదాలతో బద్వేల్ పట్టణం మారుమోగింది. ఈ భారీ విజయంపై పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం వ్యక్తమవుతోంది. మహానాడు కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భోజన వసతిని కల్పించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పివిఎన్ ప్రసాద్, డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, డాక్టర్ కొంకుల రాంబాబు, రామకృష్ణ, లకిడి విజయభాస్కర్, రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులురెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ పంగా శ్రీకాంత్ రెడ్డి, సుబ్బారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ జహంగీర్ భాష, మాచుపల్లి కృష్ణారెడ్డి, లక్ష్మీదేవి, ఎస్ ఎల్ వి ఎం పాఠశాల కరస్పాడెంట్ శంకర్ రెడ్డి, కొలవలి వేణుగోపాల్, పల్లె రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వడ్లపూడి నాగభూషణం, బెస్తమల్ల శివ చెవుల కృష్ణమూర్తి, కాంట్రాక్టర్ చిన్న, మురళి, నరసారెడ్డి, కుప్పయ్య, శివ ట్రావెల్స్ సుబ్బరాయుడు యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# చీరాల నియోజకవర్గంలో మహానాడు వేడుకలు ఘనంగా ప్రారంభం

### కార్యకర్తల ఉత్సాహం పార్టీ బలోపేతానికి నిదర్శనం ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య





(షణ్ముఖ వెలుగు, చీరాల, మే 27)

నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలోని 10 క్లస్టర్ల పరిధిలో మహానాడు కార్యక్రమాలు ఉత్సాహభరితంగా జరిగాయి. క్లస్టర్ 8 పరిధిలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త కష్టపడుతున్నారని కొనియాడారు. మహానాడు కేవలం పార్టీ సమావేశం మాత్రమే కాకుండా తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని మహానాడును విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు షేక్ కరీముల్లా, టీడీపీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, సజ్జ హేమలత, క్లస్టర్ 8 ఇంచార్జ్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు పచ్చ చొక్కాలు ధరించి, పార్టీ జెండాలు చేతబట్టి మహానాడు ప్రాంగణాలను కోలాహలంగా మార్చారు. ఊరూరా తెలుగుదేశం జెండాలతో కార్యకర్తలు మహానాడు వేదికలకు చేరుకోవడంతో నియోజకవర్గమంతా పచ్చపండుగ వాతావరణాన్ని తలపించింది. నియోజకవర్గంలోని అన్ని క్లస్టర్లలో మహానాడు వేడుకలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయని పార్టీ నాయకులు తెలిపారు.

# ఉత్సాహంగా మహానాడు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 27)

చిన్నగంజాం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జయంతి సందర్భంగా ప్రతి ఏటా మే 27 నుంచి 29 వరకు మూడు రోజులు వైభవంగామహానాడు సందర్భంగా స్థానిక కన్యకపరమేశ్వరి కళ్యాణ మండపం, పెదగంజాం తూర్పు రచ్చబండ నందు మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పోద వీరయ్య, అజాద్, ఆశోది సుబ్బారెడ్డి, బత్తుల శ్రీనివాసరావు అధ్వర్యంలో బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హైబ్రిడ్ విధానం ద్వారా నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో మండలంలోని నాయకులు, వేల మంది కార్యకర్తలు ముఖ్య టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, వివిధ మంత్రుల ప్రసంగాలను ఆన్లైన్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలకు అభిమానులకు భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు తమ్ముళ్లు, నాయకులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు సంఘీభావం తెలిపిన వైసీపీ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన యాదవ్



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 27)

రైతు ప్రతినిధుల పై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు రైతులు గిట్టుబాటు ధర కోసం రోడ్డెక్కి సరైనధర లేక అలమటిస్తున్నామని, ఇప్పటికీ పెట్టుబడి కోసం తెచ్చిన అప్పుల భారంతో కృంగిపోతూ మద్దతు ధర లేక ఆందోళన చేస్తున్న పొగాకు రైతులకు సంఘీభావంగా బోర్డును సందర్శించి పొగాకు రైతుకు మేలు చేయాలని కోరిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పై అక్రమ కేసులను బనాయించడం అత్యంత దుర్మార్గమైన చర్య. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతుల న్యాయమైన ఆందోళన పక్కదారి పట్టించాలని దురుద్దేశంతో రైతు నాయకుడు అని ముసుగులో ఉన్న అధికార పార్టీ నాయకుడి చేత తప్పుడు రిపోర్టు ఇప్పించి అక్రమంగా కేసులు బనాయించారన్నారు. పొగాకు బోర్డు వ్యవహారాలకు ఇతనికి ఉన్న సంబంధం ఏమిటని ప్రశ్నిస్తున్నానన్నారు. రైతుల పక్షాన నిలబడాల్సిన అధికార పార్టీ నాయకులే దొంగల ముసుగు తొడుక్కొని గిట్టుబాటు ధర రాకపోతే మా ప్రభుత్వానికి ఏమి సంబంధం అంటూ వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. పొగాకు రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాక అప్పుల భారంతో జీవితాలు తారుమారవుతుంటే అధికార పార్టీ నాయకులు రైతుల పైన అబండాలు వేస్తూ అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ముమ్మాటికి ఇది రైతు వ్యతిరేక చర్య అని అన్నారు. రైతు పచ్చగా ఉండాలని భావించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను తక్షణం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రైతు ప్రతినిధుల పై పెట్టిన ఈ అక్రమ కేసులను ఎత్తివేయకపోతే అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.

# మద్యం మత్తులో వాహనాలు నడిపితే జైలు శిక్షే

### ఇద్దరు నిందితులకు 30 రోజుల కఠిన కారాగార శిక్ష విధిస్తూ బద్వేల్ కోర్టు సంచలన తీర్పు

### డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనదారులకు బద్వేల్ రూరల్ సిఐ కృష్ణయ్య, బి కోడూర్ ఎస్ఐల తీవ్ర హెచ్చరిక

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 27)

మద్యం సేవించి అత్యంత ప్రమాదకరంగా, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపే వారి పట్ల పోలీసులు, న్యాయస్థానం కఠినంగా వ్యవహరిస్తున్నాయి. బి కోడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరు నిందితులకు బద్వేల్ ద్వితీయ శ్రేణి మేజిస్ట్రేట్ కోర్టు వారు 30 రోజుల కఠిన జైలు శిక్ష విధిస్తూ బుధవారం సంచలన తీర్పునిచ్చారు. ఈ మేరకు బద్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, బి కోడూర్ ఎస్ఐ వివరాలను పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ పోతల గురుస్వామి, కాకా వెంకట రాముడు కు 30 రోజుల కఠిన జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చినట్లు వారు తెలిపారు.

**పోలీసుల తీవ్ర హెచ్చరిక**
**భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు**

ఈ సందర్భంగా బద్వేల్ రూరల్ సిఐ ఎన్ క్రిష్ణయ్య, బి కోడూరు ఎస్ఐ సూర్యనారాయణరెడ్డి వాహనదారులను తీవ్రంగా హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత క్షమించరాని నేరమన్నారు. దీనివల్ల మీ ప్రాణాలకే కాకుండా, రోడ్డుపై వెళ్లే అమాయక ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుంది. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కేవలం జైలు శిక్షలు, భారీ జరిమానాలు మాత్రమే కాకుండా భవిష్యత్తులో ఉద్యోగాలు, పాస్‌పోర్ట్‌లు, ఇతర ప్రభుత్వ సంబంధిత అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది అని స్పష్టం చేశారు.

వాహనదారులకు ముఖ్య సూచనలు


కాకా వెంకట రాముడు @ వెంకట రమణ



పోతల గురుస్వామి

మద్యం సేవించి ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితిల్లోనూ వాహనాలను నడపరాదు. ప్రత్యామ్నాయ ప్రయాణ సాధనాలను ఎంచుకోవాలి. మితిమీరిన వేగం ప్రమాదకరం. ఎల్లప్పుడూ రహదారులపై నిర్ణీత వేగ పరిమితి లోపే ప్రయాణించాలి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ ముద్ర కలిగిన హెల్మెట్ ధరించాలి. కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం విధిగా పాటించాలి. మైనర్లయిన పిల్లలకు తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదు. ఒకవేళ మైనర్లు పట్టుబడితే పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు కూడా చట్టప్రకారం శిక్షార్హులవుతారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను ఒక బాధ్యతగా పాటించి, సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని బద్వేల్ రూరల్ సిఐ ఎన్ క్రిష్ణయ్య, బి కోడూరు ఎస్ఐ జి సూర్యనారాయణరెడ్డి ప్రజలను కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పర్చూరులో అట్టహాసంగా మహానాడు వేడుకలు

## 12 క్లస్టర్లలో టీడీపీ శ్రేణుల సంబరాలు
## భారీగా తరలివచ్చిన కార్యకర్తలు
## పసుపుమయమైన ప్రాంగణాలు
## భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు







**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మే 27)**

పర్చూరు తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మక మహానాడు వేడుకలు పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పార్టీ కేంద్ర కార్యాలయంలో హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాలకు అనుసంధానంగా నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ఆరు మండలాల పరిధిలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. మహానాడు ప్రాంగణాలు పసుపు జెండాలు, తోరణాలతో కళకళలాడాయి.తెలుగు తమ్ముళ్లు, కేఎస్ఎస్ సభ్యులు, బూత్ కమిటీలు, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయగా, కార్యకర్తలకు భోజన సదుపాయాలు కల్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది.మార్టూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నివాళులర్పించారు. అనంతరం మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పల్నాడు-బాపట్ల జోనల్ ఇన్‌చార్జ్ బిటి నాయుడు, పర్చూరు నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ షమీమ్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజకీయంగా ప్రాధాన్యం లభించిందన్నారు. ఆ వారసత్వాన్ని చంద్రబాబు నాయుడు సమర్థంగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమానికి నారా లోకేష్ చేస్తున్న



కృషి అభినందనీయమన్నారు. ఎన్టీఆర్ చూపిన సంక్షేమం, అభివృద్ధి దిశగా చంద్రబాబు నాయుడు పాలన కొనసాగుతోందని తెలిపారు. "సీబీఎన్ అంటే అభివృద్ధి, ముందుచూపు" అని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం చంద్రబాబు తీసుకొచ్చిన సంస్కరణలను ప్రస్తావించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు మిషన్ మోడ్‌లో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్ర అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు.మార్టూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మార్టూరు పార్టీ కార్యాలయం, ద్రోణాదులలోని క్లస్టర్లు, యద్దనపూడి టిడిపి కార్యాలయం, పర్చూరులోని కొల్లావారి కళ్యాణ మండపం, నూతలపాడు, కారంచేడు, ఇంకొల్లు, చిన్నగంజాం, పెద్దగంజం ప్రాంతాల్లో మహానాడు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## త్యాగానికి, నిజాయితీకి ప్రతీకగా నిలిచే బక్రీద్ పర్వదినాన్ని సుఖశాంతులతో, సోదరభావంతో జరుపుకోవాలి
### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 27)**

ప్రకాశం, మార్కాపురం జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు బుధవారం ఓ ప్రకటనలో బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మానవ జీవితంలో ఎదురయ్యే ఎన్నో కష్టాలు, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, దేవునిపై విశ్వాసాన్ని కలిగి సన్మార్గంలో నడవాలని బోధించే పవిత్రమైన పండుగ బక్రీద్ అని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. తమకు ఉన్న దాంట్లో కొంత భాగాన్ని ఇతరులకు పంచిపెట్టే దాతృత్వ భావనను పెంపొందిస్తూ, త్యాగం, ప్రేమ, సత్యానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. బక్రీద్ పండుగ వేడుకలు, కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా అన్ని మత పెద్దలు, శాంతి కమిటీ సభ్యులతో పోలీసు అధికారులు సమావేశాలు నిర్వహించి, ప్రార్థనలు, ఇతర కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుఖశాంతులతో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి, సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రకాశం, మార్కాపురం జిల్లాలలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఎస్పీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు బక్రీద్ పండుగ


### త్యాగానికి, విశ్వాసానికి ప్రతీకగా బక్రీద్ నేడు ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా ఈద్-ఉల్-అజ్హా వేడుకలు




**(షణ్ముఖ వెలుగు, కంభం, మే 27)**

ముస్లింల అత్యంత పవిత్రమైన పండుగల్లో ఒకటైన బక్రీద్ పండుగను నేడు ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు . ఈ పండుగను "ఈద్-ఉల్-అజ్హా" లేదా "త్యాగ పండుగ" అని కూడా పిలుస్తారు. అల్లాహ్ ఆజ్ఞకు లోబడిన ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) చేసిన మహా త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను నిర్వహిస్తారు.ఇస్లామీయ చరిత్ర ప్రకారం, ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం)ను అల్లాహ్ పరీక్షించేందుకు తన అత్యంత ప్రియమైన కుమారుడు ఇస్మాయిల్ (అలైహిస్సలాం)ను త్యాగం చేయమని ఆజ్ఞాపించారు. అల్లాహ్ ఆజ్ఞకు పూర్తిగా లోబడిన ఇబ్రాహీం (అలైహిస్సలాం) తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధమయ్యారు. వారి విశ్వాసం, భక్తిని చూసిన అల్లాహ్ చివరి క్షణంలో ఇస్మాయిల్ స్థానంలో ఒక గొర్రెను పంపించి త్యాగాన్ని ఆపివేశారు. ఈ సంఘటనను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ముస్లింలు జంతు బలి నిర్వహిస్తూ బక్రీద్ పండుగను జరుపుకుంటారు.బక్రీద్ పండుగకు సుమారు 1400 సంవత్సరాలకుపైగా చరిత్ర ఉంది. ఇస్లామీయ క్యాలెండర్‌లో చివరి నెల అయిన జిల్ హజ్ నెల 10వ తేదీన ఈ పండుగ వస్తుంది. ఇదే సమయంలో పవిత్ర హజ్ యాత్ర కూడా ముగుస్తుంది. ప్రపంచ నలుమూలల నుంచి లక్షలాది మంది ముస్లింలు మక్కా నగరానికి వెళ్లి హజ్ యాత్రను నిర్వహిస్తారు. బక్రీద్ రోజు ముస్లింలు ఉదయం ప్రత్యేక ఈద్ నమాజ్ నిర్వహిస్తారు. అనంతరం జంతు బలి ఇచ్చి, ఆ మాంసాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు, పేదలకు పంచిపెడతారు. సమాజంలో సహకారం, దానం, సోదరభావం పెంపొందించడమే ఈ పండుగ ప్రధాన ఉద్దేశంగా భావిస్తారు. మస్జిద్‌లు, ఈద్గాహ్ ప్రాంగణాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి ఆనందంగా పండుగను జరుపుకుంటుండగా, పెద్దలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నారు. అనేక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలు నిర్వహిస్తున్నారు.మత పెద్దలు మాట్లాడుతూ, బక్రీద్ పండుగ మనిషిలో త్యాగ భావన, కరుణ, విశ్వాసం, సేవా దృక్పథాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. సమాజంలో శాంతి, సామరస్యానికి ఈ బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# పొదిలిలో ఘనంగా మహానాడు
















**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 27)**

పొదిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక కార్యక్రమం మహానాడు 2026 పొదిలి పట్టణ క్లస్టర్ ఇన్‌ఛార్జి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక దర్శి రోడ్డులోని శ్రీ మంజునాథ ఎసి ఫంక్షన్‌హాలు, సాయి ఫంక్షన్ హాళ్లలో ఏర్పాటు చేసిన మహానాడు వర్చువల్ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఇరు ఫంక్షన్ హాళ్లు పసుపు సైన్యంతో కిక్కిరిసిపోయింది. పొదిలి పట్టణం పూర్తిగా పసుపుమయంగా మారింది. మహానాడు కార్యక్రమం ప్రారంభ సందర్భంగా టిడిపి వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి ముఖ్య నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ వర్చువల్ మహానాడు కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం పట్టణ క్లస్టర్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి, నెల్లూరు జిల్లా నాయకులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానాడును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సభకు హాజరైన కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వారిలో సరికొత్త రాజకీయ ఉత్సాహాన్ని నింపారు.పొదిలి పట్టణ, మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్థానిక టిడిపి శ్రేణులు అన్ని వసతులు, పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. డిజిటల్ స్క్రీన్ల ద్వారా వర్చువల్ సభను వీక్షించేందుకు తగిన ఏర్పాట్లు చేయడంతో కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల, పట్టణ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, ముల్లా ఖుద్దూస్, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, పొదిలి మండల, పట్టణ తెలుగుయువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, షేక్ కాలేషా, ఇతర మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# పిచికలగుడిపాడులో 29న కలెక్టర్ పల్లె నిద్ర కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 27)**

మండలంలోని పిచికలగుడిపాడు గ్రామంలో ఈనెల 29వ తేదీ శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీపీఆర్వో రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. అలాగే వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని తెలిపారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రత్యేక సమావేశానికి హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ తరపున డీపీఆర్వో రమేష్ కోరారు.

# అట్టహాసంగా ప్రారంభమైన మహానాడు

## ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో సందడిగా వేడుకలు

## 12 క్లస్టర్లలో ప్రత్యేక వేదికల ఏర్పాటు స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘన నివాళి

## నియోజకవర్గ వ్యాప్తంగా సత్తాచాటిన పసుపు సైన్యం

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 27)**

మహానాడు తొలిరోజు కందుకూరు నియోజకవర్గంలో అట్టహాసంగా సాగింది. ఈ ఏడాది మహానాడును వర్చువల్ గా నిర్వహిస్తుండడంతో నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో ప్రత్యేక వేదికలు ఏర్పాటుచేసి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారి సారథ్యంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ప్రతిచోటా అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు, యువకులు, అన్నగారి అభిమానులు వేలాదిగా తరలివచ్చి వేడుకల్లో పాలుపంచుకున్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.



కందుకూరు పట్టణంలో వెంగమాంబ, లక్ష్మీతిరుమల, అలావారి కళ్యాణ మండపాల్లో మహానాడు నిర్వహించారు. అలాగే లింగసముద్రంలో వేముల అంజయ్య కళ్యాణమండపం, ఉలవపాడులో భోగినేని చెంచురామానాయుడు కళ్యాణమండపం, గుడ్లూరులో గుండా ఆదిశేషయ్య వరలక్ష్మమ్మ గార్ల కళ్యాణమండపం, గొల్ల కంటయ్య లక్ష్మమ్మ గార్ల కళ్యాణ మండపాల్లో జరిగిన వేడుకలకు పసుపు తమ్ముళ్లు పోటెత్తారు. కందుకూరులోని లక్ష్మీ తిరుమల కళ్యాణ మండపంలో జరిగిన మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు. తరువాత నియోజకవర్గంలోని అన్ని క్లస్టర్లలో జరిగిన వేడుకలకు ఆయన హాజరై, అక్కడ కార్యక్రమాలను పరిశీలించడంతోపాటు శ్రేణులను ఉత్సాహపరిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నాయకులు నారా లోకేష్, ఇతర నేతల ప్రసంగాలు, రాజకీయ తీర్మానాలు, ఇతర కార్యక్రమాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ల ద్వారా నాయకులు కార్యకర్తలు వీక్షించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వివిధ కార్యక్రమాలు జరిగాయి. ముందుగా ప్రతిచోట పార్టీ జెండాలను ఆవిష్కరించిన తర్వాత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ సభ్యత్వ కార్డుల ద్వారా ఎమ్మెల్యే సహా ప్రతి ఒక్కరూ మహానాడులో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఎమ్మెల్యే నాగేశ్వరరావు పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ప్రజలకు కూడు, గూడు, గుడ్డ తప్పనిసరిగా అందించాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి, ఎవరు ఊహించని విధంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని చెప్పారు. మొదట సినిమాలు, ఆపై రాజకీయరంగంలో తిరుగులేని నేతగా ఎదిగారని అన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఆయన తెచ్చిన సంస్కరణలు, ఇప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎంతోమంది విద్యావంతులు, మహిళలకు టిక్కెట్లు ఇచ్చి, వారిని చట్టసభలకు పంపిన ఘనత అన్నగారిదని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వారసుడిగా చంద్రబాబునాయుడు అమలు చేసిన పథకాలు, అనుసరించిన విధానాలు ఆంధ్ర రాష్ట్ర దశాదిశను సమూలంగా మార్చాయన్నారు. హైదరాబాద్ ను గుర్తుకుతెచ్చుకుంటే, చంద్రబాబు విజనరీ ఏంటో తెలుస్తుందన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత, చంద్రబాబు ముందుచూపుతో లెక్కపెట్టలేనని పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. అమరావతి, పోలవరం, పట్టిసీమ, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఐటీ హబ్, సీఎం రిలీఫ్ ఫండ్, అన్న క్యాంటీన్లు, ఇలా చెప్పుకుంటూ పోతే, చంద్రబాబు రికార్డులు చాలా ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. యువగళం పాదయాత్రతో లోకేష్ తన పవర్ చూపించారని, రాష్ట్రానికి భవిష్యత్తు నాయకుడు ఆయనేనని, మనమందరం లోకేష్ నాయకత్వంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. కందుకూరు నియోజకవర్గంలో ఈ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి గురించి తాను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని ఎమ్మెల్యే ఇంటూరి అన్నారు. 20 ఏళ్లలో ఎవరూ చేయలేని అభివృద్ధిని తాను చూపించానని, ఈ యజ్ఞం వచ్చే మూడేళ్లపాటు పెద్ద ఎత్తున జరగబోతుందని తెలిపారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, రోడ్డు విస్తరణ పనులు, సీసీ మరియు తారు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, బ్రిడ్జిలు, కొత్త ఆలయాల నిర్మాణం, 100 ఎకరాల్లో మీవీజు పార్కు, ఇండోసోల్ మరియు బిపిసిఎల్ పరిశ్రమలు, వందల ఎకరాల ప్రైవేటు భూములపై నిషేధం ఎత్తివేయడం, తాగునీటి సమస్య శాశ్వత నివారణ లాంటి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ సహకారంతో చేపట్టినట్లు తెలిపారు. సుమారు 12 కోట్ల రూపాయలతో 1300 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించడం ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు. ప్రజా సేవకుడుగా తనకు అవకాశం ఇచ్చిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి న్యాయం జరిగేలా చూడడమే తన ప్రథమ కర్తవ్యం అని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజలందరి సహకారంతో రాబోయే 2029 ఎన్నికల్లో గతంలో కంటే ఎక్కువ మెజారిటీతో గెలిచి చూపిస్తానని, కందుకూరు నియోజకవర్గాన్ని సమూలంగా రూపురేఖలు మార్చేలా 24 గంటలు కష్టపడతానని, అందుకు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. మహానాడు రెండవ రోజున శుక్రవారం పసుపు సైనికులు మరింత ఉత్సాహంతో పాల్గొని మహానాడు ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అన్నిచోట్ల కార్యకర్తలకు భోజన వసతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ పరిశీలకురాలు మట్టం శ్రావణి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, జనిగర్ల నాగరాజు, రాచగర్ల సుబ్బారావు, మాదాల లక్ష్మీనరసింహం, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, క్లస్టర్ ఇన్చార్జులు కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, వంకాయలపాటి మాల్యాద్రి, వడ్డెళ్ళ రవిచంద్ర, చిలకపాటి మధు, గొంది నరసింగరావు, బొద్దులూరి కొండలరావు, చిత్తారు మల్లికార్జున, ఉమ్మనేని సుబ్బారావు, పోలుబోయిన శ్రీనివాసులు, బెల్లం కృష్ణమోహన్, వాసు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పార్టీ సీనియర్ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, చల్లా శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఏపీఈడబ్ల్యూఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, గ్రామ, వార్డు అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.








# నియోజకవర్గంలో వర్చువల్ మహానాడు





**(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, మే 27)**

సంతనూతలపాడు నియోజకవర్గంకి సంబంధించిన వర్చువల్ మహానాడు త్రోవగుంట దగ్గర విష్ణు ప్రియా ఫంక్షన్ హాల్లో మద్దిపాడు మండలం క్లస్టర్8 లో డిజిటల్ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత నాయకులు, కార్యకర్తలతో కలసి మహానాడు లైవ్ వీక్షించి అనంతరం మాట్లాడారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ మన ఖ్యాతిని నలు దిశల వ్యాపింప చేసింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. మహానాడు అంటే తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఒక పండగ వాతావరణం అని, ఈ మహానాడులో కొన్ని అంశాలు, తీర్మానాలు చేసి అమలు చేసే విధంగా రూపొందిస్తారని అన్నారు. ప్రతి సంవత్సరం నందమూరి తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా మూడు రోజులు పాటు ఈ మహానాడుని జరుపుకుంటారని తెలిపారు. కొన్ని అనివార్య కారణాలవల్ల వర్చువల్ పద్ధతిలో జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే మద్దిపాడు మండల అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, అడకా స్వాములు, మద్దిపాడు మండల సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్), మదంపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గున్నారు.





# వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేస్తాం

## జాతి కంకితం ఇస్తాం

### మహానాడులో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 27)**





పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి అయిన వెలుగొండ ప్రాజెక్టు అతి త్వరలో పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం తర్లుపాడు మండల కేంద్రంలో 6, 7 క్లస్టర్లలో టీడీపీ నాయకులు, కార్యకర్తల నడుమ కోలాహలంగా మహానాడు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే పశ్చిమ ప్రాంత ప్రజలు అభివృద్ధిపథంలో పయనిస్తారన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతవాసులందరూ సస్యశ్యామలంగా ఉంటారన్నారు. ఇప్పటికే కొనకలమిట్ట మండలంలో మూడువేల కోట్ల రూపాయలతో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. దీనివల్ల ఎంతో మందికి ఉపాధి లభిస్తుందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసినట్లు ప్రారంభించి గత వైసీపీ పాలకులు వెళ్ళాలన్నారు. దీంతో ఈ ప్రాంత రైతులు నమ్మి మోసపోయారన్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టును పూర్తిచేయడానికి రూ.2500 కోట్లు నిధులు కావాల్సి వస్తుందన్నారు. అయినప్పటికీ ఈ ఏడాది డిసెంబర్ నాటికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. గత 5 సంవత్సరాలు రాష్ట్రం అప్పుల పాలయ్యిందన్నారు. మార్కాపురం జిల్లాలో అంచలంచెలుగా అభివృద్ధి చేస్తానన్నారు. అంతేకాక ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. త్వరలో మార్కాపురంలోని మెడికల్ హాస్పిటల్‌ను పూర్తి చేస్తామన్నారు. అనేక రకాల పరిశ్రమలతో జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. తర్లుపాడు మండల టిడిపి నాయకులు మహానాడులో వెలుగొండను త్వరితగతిన పూర్తి చేయాలని, మార్కాపురం జిల్లాను అభివృద్ధి పరచాలని, మార్కాపురం నుండి తాడివారిపల్లి వరకు డబల్ రోడ్డు వేయాలని, ఎన్టీఆర్ విగ్రహాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని, అడవి పందుల బెడద నుండి సాగు చేసిన పంటపొలాలను కాపాడేందుకు రైతులకు పూర్తి సబ్సిడీతో ఫెన్సింగ్‌ను మంజూరు చేయాలని ఐదు తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాలను ఎమ్మెల్యే అంగీకరించి రానున్న అసెంబ్లీలో ఈ తీర్మానాలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో ఏవైనా చిన్న చిన్న సమస్యలు అంతర్గతంగా ఉంటే సర్దుకునిపోయి అందరి సమన్వయంతో పార్టీకి పూర్వవైభవం తేవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సీనియర్, జూనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.